త్వరలో రూ.1000 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు
- పీపీపీ మోడల్‌తో నిర్వహణకు చర్యలు
- ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

6

అనారోగ్యమే.. అసలైన పేదరికం

- **అందుకే ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం**
- **హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ ఏపీ మా నినాదం**
- **శంకర ఐ ఫౌండేషన్ సేవలు నిరుపమానం**
- **సూపర్ స్పెషాలిటీ ఐ కేర్‌ను ప్రారంభించిన సీఎం**
- **నిస్వార్థ సేవకులకు సహకరిస్తామని హామీ**

2

"అనారోగ్యమే అసలైన పేదరికం. అందుకే –పేదరిక నిర్మూలనకు నడుంగట్టిన ఎన్డీయే ప్రభుత్వం ప్రజారోగ్యానికీ అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఐదు దశాబ్దాలుగా శంకర ఆస్పత్రి పేదలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుండటం సాధారణ విషయం కాదు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర కంటి ఆస్పత్రిలో నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నా. హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ ఏపీని కాంక్షిస్తున్న ప్రభుత్వం.. ప్రజారోగ్య సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తెచ్చింది. టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలు త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తాం. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల హెల్త్ రికార్డులు ఆన్ లైన్‌లో పెట్టబోతున్నాం. ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌కు ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రజారోగ్య పరిరక్షణకు శంకర కంటి ఆస్పత్రి సేవలను స్వాగతిస్తున్నా. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి రాష్ట్రం ప్రభుత్వం సిద్ధంగా ఉంది."

– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

బీహార్ అభివృద్ధి కొనసాగాలంటే..

ఎన్డీఏని గెలిపించాలి

- **ఆ రాష్ట్ర యువతకు మంత్రి లోకేష్ పిలుపు**
- **ఒక్కఛాన్స్ పేరుతో ఏపీ నష్టపోయింది... బీహార్‌లో అటువంటి పరిస్థితి రావద్దు**
- **జంగిల్‌రాజ్ పోయి నితీష్ వచ్చాకే బీహార్‌లో పెద్దఎత్తున అభివృద్ధి**
- **వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర కీలకమైంది**
- **పాట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేష్**

అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ప్రభుత్వాన్ని మార్చడం సరికాదు. ప్రభుత్వం మారితే రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. గతంలో ఏపీలో ఒక్కఛాన్స్ పేరుతో ఓ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత జరిగిన విధ్వంసంతో పరిశ్రమలన్నీ పరారయ్యాయి. రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఏపీకి జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని బీహార్ యువత మేల్కోవాలి. బీహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. దీనిని కొనసాగించటం అవసరం. వికసిత్ భారత్ సాధించాలంటే బీహార్ అభివృద్ధి ముఖ్యం. ఇక్కడి యువత, ఓటర్లు మరోసారి ఎన్డీయేను గెలిపించాలి.

– నారా లోకేష్

3

బీహార్‌లో ఎన్డీఏ విజయానికి

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిర్మాణాత్మక కృషి

- ఎన్నికల ప్రచారంలో కీలకంగా ప్రధాన్
- ధర్మేంద్ర ప్రధాన్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

3

బీసీల ద్రోహి జగన్‌రెడ్డి

- వారి గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు
- స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ తగ్గించి అన్యాయం
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- గౌడ, శెట్టిబలిజ భవన నిర్మాణంలో శ్రమదానం

5

పరకామణి దొంగతో వైసీపీ గజగొంగల వాటాలు

- తిరుమల శ్రీవారి ఆదాయానికి గండి
- నెయ్యి కల్తీపై నిజాలు బయటపడుతున్నాయి
- ఐదేళ్ల జగన్ పాలనలో తిరుమలను దోచారు
- యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్

5

బీహార్ గడ్డపై..

మార్మోగిన 'డబుల్ ఇంజిన్' నినాదం

- యువనేత లోకేష్ ప్రచారానికి భారీ స్పందన
- దూసుకుపోయిన 'ఫిర్ ఏక్ బార్ నాని' గవర్నమెంట్' పిలుపు
- ఒక్కఛాన్స్ పేరుతో గతంలో ఏపీ ప్రజలు చేసిన తప్పు చేయవద్దని బీహార్ యువతకు హితవు
- ఇంగ్లీష్, హిందీలో అనర్గళ వాగ్ధాటి

4

చైతన్యరథం

- అందుకే ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ ఏపీ మా నినాదం
- శంకర ఐ ఫౌండేషన్ సేవలు నిరుపమానం
- సూపర్ స్పెషాలిటీ ఐ కేర్‌ను ప్రారంభించిన సీఎం
- నిస్వార్థ సేవకులకు సహకరిస్తామని హామీ

అనారోగ్యమే.. అసలైన పేదరికం



గుంటూరు (చైతన్య రథం): అనారోగ్యమే అసలైన పేదరికమని, అందుకే ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా పెదకాకాని శంకర కంటి ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ఆదివారం ప్రారంభించారు. ఐదు దశాబ్దాలుగా శంకర ఆస్పత్రి పేదలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని ముఖ్యమంత్రి ప్రశంసించారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర కంటి ఆస్పత్రిలో నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని, నిస్వార్థంగా సేవలు అందించే ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

దృష్టిని ప్రసాదిస్తూ మానవాళికి అద్భుతమైన సేవ

"మానవ సేవే మాధవ సేవ' అని నమ్ముతుంది కాబట్టే... కంచి పీఠం దేశవ్యాప్తంగా కంటి ఆస్పత్రులు స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు స్థాపించిన కంచి పీఠం ఆదినుంచీ హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడుతోంది. అందులో భాగంగానే ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించారు. హిందూ ధర్మాన్ని తిరిగి బలమైన శక్తిగా మలిచారు. 1977లో ప్రారంభమైన శంకర కంటి ఆస్పత్రి సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో జరిగే స్వర్ణోత్సవ కార్యక్రమానికి నేను హాజరవుతాను. 50 ఏళ్ల వ్యవధిలో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 14 ఐ హాస్పిటల్స్ నిర్మించడం సాధారణ విషయం కాదు. ఇప్పటి వరకు 30 లక్షలమందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు, 70 లక్షలమంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం గొప్ప విషయం. ఈ ఆస్పత్రుల్లో రోజుకి సగటున 750 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా 2,268 మంది సిబ్బంది పనిచేస్తుంగా 2,576 పడకలున్నాయి. ఇంత గొప్ప సేవా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న శంకర ఆస్పత్రిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 2003నుంచి గుంటూరులోని శంకర కంటి ఆస్పత్రి సేవలు అందిస్తోంది. ఈ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇప్పటికి 4 లక్షలకు పైగా ఉచిత కంటి శస్త్ర చికిత్సలు, 9 లక్షలమందికి పరీక్షలు నిర్వహించారు. 300 పడకల సామర్థ్యంతో, రోజుకు 2,500 నుంచి 3,000 వరకు రోగులకు సేవలు అందిస్తున్నారు. రెయిన్‌బో ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేకంగా పిల్లల కంటి ఆరోగ్యంపై దృష్టి పెట్టడాన్ని అభినందిస్తున్నాను. శంకర యొక్క గ్రామీణ సేవా ప్రాజెక్ట్ 'గిఫ్ట్ ఆఫ్ విజన్' కింద ఇప్పటివరకు 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి సేవా గుణానికి నిదర్శన'మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

పేదలకు సేవచేసే సంస్థలకు ఎల్లప్పుడూ సహకారం

"జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య ఆకాంక్షించినట్టు పేదరికంలేని సమాజమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. రాష్ట్రంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదు. ఆరోగ్యం లేకుండా డబ్బు, హోదా, ఆస్తులు, బంగ్లాలు, కార్లున్నా ఉపయోగం ఏమీ లేదు. అందుకే ప్రజారోగ్య సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాం. వినూత్నంగా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తెస్తున్నాం. ప్రతి ఒక్కరికీ రూ.రెండున్నర లక్షల ఆరోగ్య భీమా, ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు విలువైన వైద్య సేవలు ఈ పాలసీ కింద అందిస్తాం. టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలు త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తాం. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల హెల్త్ రికార్డులు ఆన్ లైన్‌లో పెడుతున్నాం. ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌కు ప్రయత్నాలు చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తున్నాం. ప్రజల ఆరోగ్యం కాపాడడానికి శంకర కంటి ఆస్పత్రి సేవలను స్వాగతిస్తున్నాను. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి రాష్ట్రం ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పేదలకు సేవచేసే ఇలాంటి సంస్థలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

కంచి కామకోటి పీఠం సేవలు అద్వితీయం

'ఆధ్యాత్మికంగా భక్త జనావళి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. ధర్మం, జ్ఞానం, సేవ మూల సిద్ధాంతాలుగా శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ పీఠాన్ని కొనసాగిస్తున్నారు. సామాజికంగాను పేదలను, ఆపన్నులను ఆదుకునేందుకు కంచి కామకోటి పీఠం విశేషంగా పని చేస్తోంది. సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలు అందుబాటులోకి తెచ్చిన శంకర ఐ హాస్పటల్... 1977లో ఈ సేవా ఉద్యమాన్ని ప్రారంభించింది. త్వరలో స్వర్ణోత్సవంలో అడుగుపెడుతోంది. సేవే పరమావధిగా భావించే శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ మార్గదర్శకత్వంలో శంకర ఫౌండేషన్ మరింత ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని సీఎం అన్నారు. అంతకుముందు ఆస్పత్రిలోని శంకర ఆస్పత్రిలోని పలు విభాగాలను సీఎం చంద్రబాబు సందర్శించి వాటి వివరాలు తెలుసుకున్నారు. శంకర ఐ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సర్జరీలు, ఐ బ్యాంక్ ద్వారా చేస్తున్న సేవలను ముఖ్యమంత్రికి నిర్వాహకులు వివరించారు. అనంతరం సీఎం చంద్రబాబుకు శాలువా, తంజావూరు పెయింటింగ్‌ను ఆస్పత్రి నిర్వాహకులు బహూకరించారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు, శంకర ఐ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.

చైతన్యరథం

బీహార్ అభివృద్ధి కొనసాగాలంటే..

ఎన్డీఏని గెలిపించాలి

- ఆ రాష్ట్ర యువతకు మంత్రి లోకేష్ పిలుపు
- ఒక్కఛాన్స్ పేరుతో ఏపీ నష్టపోయింది...
- బీహార్‌లో అటువంటి పరిస్థితి రావద్దు
- జంగిల్ రాజ్ పోయి నితీష్ వచ్చాకే బీహార్‌లో పెద్దఎత్తున అభివృద్ధి
- వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర కీలకమైంది
- పాట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేష్

పాట్నా/బీహార్ (చైతన్యరథం): వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర చాలా కీలకమైంది.. బీహార్ సర్వతోముఖాభివృద్ధికి మరోమారు ఎన్డీఏను గెలిపించాల్సిందిగా ఆ రాష్ట్ర ప్రజలకు, యువతకు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీహార్ వెళ్లిన లోకేష్... ఆ రాష్ట్ర రాజధాని పాట్నాలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తాను ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ఇక్కడకు రాలేదు.. బాధ్యతాయుతమైన భారతీయుడిగా ఇక్కడకు వచ్చానన్నారు. బీహార్ లో జరగబోయే ఈ ఎన్నిక భారత రాజకీయాల్లో ఎంతో కీలకమైనది. బీహార్ యువత మరోమారు ఎన్డీఏని ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చాను. మూడు కారణాలతో ఇక్కడ ప్రజలు ఎన్డీఏని గెలిపించాలి. ఆంధ్రప్రదేశ్‌లో 2019లో ఒక్క ఛాన్స్ పేరుతో వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం వల్ల శాంతిభద్రతలు క్షీణించి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. దానివల్ల మా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అటువంటి పరిస్థితులు బీహార్‌లో తెచ్చుకోవద్దని ఈ రాష్ట్ర యువతకు విజ్ఞప్తి చేస్తున్నా. బీహార్ అభివృద్ధి కోసం ఎన్డీఏను మరోమారు గెలిపించాలి. బీహార్‌లో మూడు కారణాల వల్ల ఎన్డీఏని గెలిపించాల్సిన అవసరం ఉంటూ వాటిని మంత్రి లోకేష్ వివరించారు.

1. లీడర్ షిప్ ట్రాక్ రికార్డు- స్వచ్ఛమైన, అవినీతి రహిత పాలన కోసం ఎన్డీఏని గెలిపించాలి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీహార్ రూపురేఖలు మార్చేశారు. బీహార్‌లో నాని (నరేంద్ర మోదీ, నితీష్ కుమార్) నాయకత్వం ఉంది. ఏపీలో నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు నాయకత్వం ఉంది. విజన్, సమర్థతతో వారు పాలన చేస్తున్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బీహార్ పాత్ర చాలా పెద్దది. బీహార్ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే ఆయన లక్ష్యం.
2. డబుల్ ఇంజన్ సర్కారు – బీహార్, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం వల్ల కేంద్రబడ్జెట్‌లో భారీగా నిధులు లభిస్తున్నాయి. మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలకు కేంద్రం సహకరిస్తోంది. అంతేగాక కేంద్రం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో రాష్ట్రాల్లో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల భాగస్వామ్యం ఉంటుంది. వివిధ పరిశ్రమలు రావడానికి కేంద్రం మద్దతు లభిస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఉండటంతో పెద్దఎత్తున అభివృద్ధి సాధించడానికి ఆస్కారమేర్పడుతుంది.
3. ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యం– గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి. బీహార్‌లో జంగిల్ రాజ్ పాలన పోయి నితీష్ కుమార్ ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలు బాగుండటంతో పాట్నా ఎంతో అభివృద్ధి సాధించిందని బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదం ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నారు.

బీహార్‌లో ఒక పార్టీ ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెబుతోంది. ఆచరణ సాధ్యం కాని హామీలను బీహార్ యువత నమ్మవద్దు. ఎన్డీఏ భాగస్వామిగా చెబుతున్నాం. రాష్ట్రాలు బలంగా ఉంటేనే భారతజాతి బలోపేతమవుతుంది. ప్రధాని మోదీ బీహార్ రూపురేఖలు మార్చేశారు. డబుల్ ఇంజన్ సర్కారు కారణంగానే బీహార్, ఏపీలకు కేంద్రంనుంచి పెద్దఎత్తున నిధులు లభిస్తున్నాయని మంత్రి లోకేష్ చెప్పారు. విలేకరుల సమావేశంలో బీహార్ స్టేట్ మీడియా విభాగం హెడ్, ఎమ్మెల్సీ సంజయ్ మయూక్, పార్లమెంటు సభ్యులు సానా సతీష్, గంటి హరీష్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేష్ భేటీ

బీహార్ ఎన్నికల ప్రచారంలో కీలకంగా ప్రధాన్ - ధర్మేంద్ర ప్రధాన్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

పాట్నా/బీహార్ (చైతన్యరథం): కేంద్ర విద్యాశాఖ మంత్రి, బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచారకర్త ధర్మేంద్ర ప్రధాన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాట్నాలో ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బీహార్‌లో ఎన్డీఏ విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారు. గతేడాది హర్యానా, ఒడిశా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయంలో ప్రధాన్ కీలక పాత్ర వహించారు. ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ విజయం కోసం తీవ్రంగా కృషిచేస్తున్నారు. బీహార్‌లో మరోమారు ఎన్డీఏ సర్కారును గెలిపించేందుకు ప్రధాన్ చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. బీహార్‌లో మరోమారు ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగలదన్న నమ్మకాన్ని లోకేష్ వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ వెంట ఎంపీలు సానా సతీష్, గంటి హరీష్, కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు.

చైతన్యరథం

బీహార్ గడ్డపై మంత్రి లోకేష్ ప్రచారం..

మార్మోగిన 'డబుల్ ఇంజిన్' నినాదం

- దూసుకుపోయిన 'ఫిర్ ఏక్ బార్ నాని గవర్నమెంట్' పిలుపు
- ఒక్కఛాన్స్ పేరుతో గతంలో ఏపీ ప్రజలు చేసిన తప్పు చేయవద్దని యువతకు హితవు
- ఇంగ్లీష్, హిందీలో అనర్ఘళ వాగ్ధాటి
- యువనేత లోకేష్ ప్రచారానికి భారీ స్పందన

అమరావతి (చైతన్యరథం): బీహార్‌లో యువనేత లోకేష్ ప్రచారానికి మంచి స్పందన లభించింది. ఈ నెల 8, 9 తేదీల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఎన్డీఏ నేతలు లోకేష్ రాకను స్వాగతిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నాయకత్వంలోని "డబుల్ ఇంజిన్" ప్రభుత్వాన్ని కొనసాగించాలనే ఆయన పిలుపు కూటమి ఐక్యతకు బలం చేకూర్చిందని ప్రశంసించారు. స్థానిక పార్టీ నేతలు తమలో కొత్త ఉత్సాహం వచ్చిందని, ముఖ్యంగా యువ ఓటర్లను ఆకర్షించడానికి ఆయన ప్రచారం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశానికి చెందిన బలమైన యువనేతగా ఉత్తరాది రాష్ట్రంలో ప్రచారం చేయడం, ఎన్డీఏ డబుల్ ఇంజిన్ విధానాన్ని నొక్కి చెప్పడానికి వ్యూహాత్మకంగా పనికొచ్చిందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఒక్క చాన్స్ అని అడిగితే అవకాశం ఇచ్చి ఏపీ ప్రజలు నష్టపోయారని బీహార్ ప్రజలు అలాంటి తప్పు చేయవద్దని పాట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019లో ఒక్క ఛాన్స్ పేరుతో వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం వల్ల శాంతిభద్రతలు క్షీణించి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. దానివల్ల మా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అటువంటి పరిస్థితులు తెచ్చుకోవద్దని బీహార్ యువతకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. జంగిల్ రాజ్ అయితే ఎలా అవుతుందో ఏపీలో ఐదేళ్లు ప్రత్యక్షంగా చూసి, ఒక భారతీయుడిలా బాధ్యతతో అక్కడి ప్రజలకు చెప్పారా అన్నట్లుగా లోకేష్ తాజా పిలుపు ఉంది.

ప్రస్తుతం నారా లోకేష్ చేసిన నినాదం.. ఎక్కువగా వినిపిస్తుండడం విశేషం. ఏపీలో నమో సహకారంతో దూసుకుపోతున్నాం. డబుల్ ఇంజన్ సర్కారు కాదు.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఏపీలో నడుస్తోందని లోకేష్ తన ప్రసంగాల్లో చెప్పారు. దీనికి కొనసాగింపుగా.. బీహార్‌లో నాని.. సర్కారు రాకెట్ వేగంతో ముందుకు సాగుతోంది.. అని నారా లోకేష్ అన్నారు. తొలిసారిగా ఈ మాట విన్న ఎన్డీఏ నేతలు కొంత ఆశ్చర్యానికి గురయ్యారు. ఇదే విషయాన్ని మీడియా ప్రతినిధి ఒకరు ప్రశ్నించారు. నాని.. అంటే ఏంటని అడిగారు. దీంతో నారా లోకేష్ చిరునవ్వు నవ్వి.. "నా అంటే.. నరేంద్ర మోదీ, ని అంటే .. నితీష్ కుమార్.. అని చెప్పడంతో అందరూ శెభాష్ అన్నారు. ఆ వెంటనే దీనిని ఎన్నికల స్లోగన్‌గా మారుస్తామని స్థానిక నేతలు చెప్పారు. దీంతో ప్రచారం ముగింపు దశలో ఫిర్ ఏక్ బార్ నాని గవర్నమెంట్.. నినాదం బుల్లెట్‌లా దూసుకెళ్లింది.

లోకేష్ తన ప్రచార సందేశంలో అభివృద్ధి, ఎంటెర్‌ప్రెన్యూర్‌షిప్ పై ప్రధానంగా దృష్టి సారించారు. ఉచితాలు లేదా కేవలం ప్రభుత్వ ఉద్యోగాల హామీల కంటే స్థిరమైన వృద్ధికి, యువత సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన బీహార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీలు ఇస్తున్న హామీలకు భిన్నంగా, లోకేష్ ఇచ్చిన ఈ అభివృద్ధి-కేంద్రీకృత సందేశం బీహార్‌లోని వ్యాపార వర్గాలతో పాటు, అభివృద్ధిని కోరుకునే ఓటర్లలో ఆసక్తిని రేకెత్తించింది. బీహార్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, పారిశ్రామికవేత్తలతో ఆయన జరిపిన సమావేశాలు, ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి కట్టుబడి ఉందనే సంకేతాన్ని ఇచ్చాయి. బీహార్‌లో నివసించే తెలుగు మాట్లాడే వలస సమాజం, వ్యాపార వర్గాలు ఆయన పర్యటనను సానుకూలంగా స్వాగతించాయి.

వికసిత్ భారత్ సాధనలో బీహార్ చాలా కీలకమని అందుకే ఎన్డీఏను గెలిపించాలని మంత్రి లోకేష్ చెప్పారు. ఏపీ మంత్రిగా రాలేదని.. ఓ బాధ్యత గల పౌరుడిగా వచ్చానన్నారు. బీహార్ యువత మరోమారు ఎన్‌డీఏని ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చాను. స్వచ్ఛమైన, అవినీతిరహిత పాలన కోసం ఎన్‌డీఏని గెలిపించాలన్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం వల్ల కేంద్రబడ్జెట్‌లో భారీగా నిధులు లభిస్తున్నాయని గుర్తు చేశారు.

గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి.. బీహార్‌లో జంగిల్ రాజ్ పాలన పోయి నితీష్ కుమార్ ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలు బాగుండటంతో పాట్నా ఎంతో అభివృద్ధి సాధించిందని బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు చెప్పారన్నారు. ఇంటికో ఉద్యోగం కాదని.. ఇంటికో పారిశ్రామిక వేత్త రావాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉండటంతో పెద్దఎత్తున అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉందన్నారు.

బీహార్‌లో లోకేష్ ప్రచారానికి జాతీయ స్థాయిలో విస్తృత కవరేజీ లభించింది. లోకేష్ హిందీ ప్రసంగాలు, మోదీ-నితీష్ నాయకత్వంపై ఆయన ప్రశంసలు, ప్రతిపక్షాల అలవికాని హామీలపై ఆయన చేసిన విమర్శలు ముఖ్యాంశాలుగా నిలిచాయి. నారా లోకేష్ అటు ఇంగ్లీష్.. ఇటు హిందీల్లో అనర్ఘళంగా మాట్లాడారు.

ఎక్కడా తడబాటు లేకుండా.. జాతీయ మీడియాతో ఇంగ్లీష్‌లోను.. స్థానిక బీహార్ మీడియాతో హిందీలోనూ మాట్లాడారు. ఇక, ఎన్డీయేకు చెందిన బీహార్ నాయకులతో ఆయన పూర్తిగా స్థానిక హిందీలోనే సంభాషించి ఆకట్టుకున్నారు.

బీసీల ద్రోహి జగన్‌రెడ్డి

- వారి గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు
- స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ తగ్గించి అన్యాయం
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- గౌడ, శెట్టిబలిజ భవన నిర్మాణంలో శ్రమదానం

పాలకొల్లు (చైతన్యరథం): వైసీపీ పాలనలో బీసీలను అడుగడు గునా దగా మోసం చేసిన జగన్‌కు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డా రు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం ఆయన రూ.3 కోట్లతో జరుగుతున్న గౌడ, శెట్టిబలిజ కళ్యాణ మండప స్లాబ్ నిర్మాణ పనుల్లో కార్మికులతో కలిసి పనిచేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో 1.50 కోట్లు మంజూరై మొదటి స్లాబు పనులు జరిగాయన్నారు. వైసీపీ ప్రభు త్వంలో రూపాయి ఖర్చు, అరబస్తా సిమెంట్ పని నోచుకోలేద న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళ్యాణ మండప నిర్మాణ పనులు మొదలుపెట్టి పూర్తి చేసే బాధ్యత తనదని మాట ఇచ్చా..

నేడు మాట నిలుపుకునేలా ప్రభుత్వంతో మూడు కోట్లు నిధులు మంజూరు చేయడంతో మళ్లీ పనులు మొదలయ్యా యన్నారు. బీసీ అంటేనే టీడీపీ..టీడీపీ అంటే నే బీసీ పార్టీగా ఆదరించారని గుర్తుచేశారు. 4 దశాబ్దాల నుంచి ఉన్న 34 శాతం బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్‌ను 24 శాతం తగ్గించిన బీసీ ద్రోహి జగన్ అని పేర్కొన్నారు.

జగన్ రిజర్వేషన్ తగ్గించడంతో 16 వేల పోస్టులు స్థానిక సంస్థలలో బీసీలు నష్ట పోయారన్నారు. నాడు వైసీపీ పాలనలో బీసీలను అడుగడుగునా దగా మోసం చేసిన జగన్‌కు బీసీల గురించి మాట్లాడే అర్హత లేద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, గౌడ శెట్టిబలి జ కళ్యాణ మండప కమిటీ నాయకులు మేకా కోటే శ్వరరావు, పీతాని వెంకట్, పెచ్చెట్టి బాబు, అప్పారి ఉమామహేశ్వ రరావు, అంగర చిన్న, బొక్క గంగాధర్‌రావు, ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కర్, మామిడిశెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు, గండేటి వెంకటేశ్వరరావు, చిట్టూరి ఏడుకొండలు, కుక్కల సత్యనా రాయణ, గోపాలకృష్ణ, గుబ్బల ఏడుకొండలు, రాచమల్ల మీరయ్య, కౌరు సందీప్ కుమార్, కేతరాజు, నున్నబోయిన సత్యనారాయణ, తదితరు నాయకులు పాల్గొన్నారు.

మహిళకు రూ.20 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్



కొవ్వూరు, (చైతన్యరథం) : భర్తను కోల్పోయి, ముగ్గురు ఆడపిల్లలను పోషించలేని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న మహిళకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వివరాల్లోకెళితే తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ఆదివారం జరిగిన శెట్టిబలిజల కార్తీక వన సమారాధనకు మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారిలతో పాటు, శెట్టిబలిజ సంగీయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక దొరయ్య చెరువు కు చెందిన దొడ్డు దుర్గ అనే మహిళ తన భర్తను కోల్పోయి ముగ్గురు పిల్లలతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని స్థానిక నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ రూ. 20 వేలు చెక్కు అందించి భరోసా కల్పించారు. పిల్లలను జాగ్రత్తగా చదివించాలని ఈ సందర్భంగా సూచించారు. మంత్రి సుభాష్ వెంట స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి దంపతులు, మామిడిచెట్టి ప్రసాద్, విత్తనాల సురేష్, చొల్లంగి వెంకటరమణ, శెట్టిబలిజ సంఘ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు ప్రజలకు మంత్రి నారాయణ శుభవార్త

- చింతా రెడ్డిపాలెం క్రాస్ వద్ద హైవేపై అండర్ పాస్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు ప్రజలకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శుభవార్త చెప్పారు. ఎన్నో ఏళ్ల ప్రజల కలను సాకారం చేస్తున్న మంత్రి నారాయణ నిరంతర కృషికి ఆ ప్రాంతవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. నెల్లూరులో ట్రాఫిక్ కు ప్రధాన సమస్యగా ఉన్న చింతా రెడ్డిపాలెం క్రాస్ రోడ్డుకు మంత్రి చొరవతో మోక్షం లభించింది.

ఈ ప్రాంతం మీదుగా నేషనల్ హైవే వెళుతుండటంతో పాటు నెల్లూరు నుండి పలు గ్రామాలకు వెళ్లేందుకు ప్రధాన మార్గం కావడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యతోపాటు అప్పుడప్పుడు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని గమనించిన మంత్రి నారాయణ ఈ ప్రాంతంలో హైవేపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వంతో చర్చించారు. మంత్రి నారాయణ చూపిన చొరవతో ఏళ్ల నాటి కల త్వరలో సహకారం కానుంది. చింతా

రెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏకంగా రూ. 121 కోట్ల నిధులను మంజూరు చేయించి చింతా రెడ్డిపాలెం క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీంతో నెల్లూరు నగర వాసులతోపాటు పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపడితే ప్రమాదాల నివారణతో పాటు రాకపోకలకు అలువుగా ఉంటుందని ఈ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

పరకామణి దొంగతో వైసీపీ గజగొంగల వాటాలు

- తిరుమల శ్రీవారి ఆదాయానికి నష్టం
- లడ్డూ కల్తీపై నిజాలు బయటపడుతున్నాయి
- ఐదేళ్ల జగన్ పాలనలో తిరుమలను దోచారు
- యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహాయాదవ్

మంగళగిరి (చైతన్యరథం): గత జగన్‌రెడ్డి పరిపాలనలో తిరు మల శ్రీవారి ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లిందని ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహాయాదవ్ అన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో 90 శాతం నెయ్యికి బదులు పామాయిల్ కలపడం, ఇతర రసాయనాల కల్తీ జరగడం వంటి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయన్నారు. దీనిపై సిట్ విచారణ జరుగుతోందని..16వ నిందితుడి అరెస్టు వరకు ఈ కల్తీ వ్యవహారాలు బయటపడుతు న్నాయని తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీవారి హుండీ లెక్కించే విషయంలో కూడా ఒక టీటీడీ ఉద్యోగి కోట్లాది రూపాయల ఆస్తులు

కూడబెట్టారన్నారు.

ఈ దోపిడీలో నాటి పాలకులు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, జగన్‌రెడ్డి ప్రమేయం స్పష్టమని.. దీనిపై హైకోర్టు విచారణకు ఆదేశించిందని ప్రస్తావించారు. గతంలో లడ్డూ కల్తీపై తాము వెంకటగిరి సభలో చెప్పినా పట్టించు కోలేదని, కానీ ఇప్పుడు నిజాలు బయటపడుతున్నాయని తెలిపా రు. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో నీతి వాక్యాలు చెప్పే కరుణాకర్‌రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. గత పాలనలో జరిగిన స్వామివారి దర్శనాల వ్యవహారంపై, లడ్డూ ప్రసాదాల్లో జరిగిన నెయ్యి కల్తీ విషయంలో హుండీ దోపిడీలో భాగస్వామ్యం వహించి ఆస్తులు కూడబెట్టుకుని లోక్‌అదాలత్‌లో సెటిల్ చేసుకు న్న తీరుపై కరుణాకర్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశా రు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలు జగన్‌రెడ్డికి సమీప బంధు వులు కావడం వల్లనే గత ఐదేళ్లపాటు టీటీడీ పాలకవర్గం వారి కనుసన్నల్లోనే నడిచిందని విమర్శించారు. జగన్‌రెడ్డి పాలనలో దర్శనాల పేరిట పుంకాలుగా టికెట్లు అమ్ముకుని స్వామివారిని అవమానించారని, వైఎస్ కూడా ఏడుకొండలను రెండు కొండలు అంటూ వ్యాఖ్యానించిన విషయాన్ని గుర్తు చేశారు.

ఎన్టీఆర్ పార్టీ ఆవిర్భావం నుంచే బీసీలకు శాసనసభ, పార్లమెంట్‌లో అవకాశా లు కల్పించిన చరిత్ర టీడీపీకే దక్కుతుందని స్పష్టం చేశారు. చంద్రబాబు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో మూడు రోజుల పాటు అన్ని కార్పొరేషన్ల చైర్మన్లతో సమావేశం జరిగిందని తెలిపారు. గత జగన్ పాలనలో కుప్పకూలిన వ్యవస్థలను సరి చేయడం, రాబోయే రోజుల్లో బీసీలకు ముఖ్యంగా కులవృత్తులు, చేతివృత్తుల వారికి 'ఆదరణ' పథకంతో అండగా నిలవడానికి సమగ్రంగా చర్చలు జరిగాయని తెలిపారు. కొందరు వ్యక్తులు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో జరుగుతున్న పరిపాల నను చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి కనుసన్నల్లో అలజడి సృష్టించ డానికి ప్రయత్నిస్తున్నారని హెచ్చరించారు. బీసీ వర్గాలు అప్రమ త్తంగా పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

త్వరలో రూ.1000 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు

- పీపీపీ మోడల్‌తో నిర్వహణకు చర్యలు
- ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- ఆర్డీసీ సభ్యుల ప్రమాణానికి హాజరు

విజయవాడ(చైతన్యరథం): రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కార్పొరేషన్ సభ్యులు పూర్తి సహకారం అందించాలని రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయా ల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సూచించారు. నగరంలోని ఆర్ అండ్‌బీ ఇఎన్‌సీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, గత ఐదేళ్లలో రోడ్లను కనీసం రెన్యువల్ కూడా చేయకపోవడంతో రాష్ట్రంలో వేల కి.మీ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 5 నెలల కాలంలోనే రూ. 1,081 కోట్ల నిధులతో రాష్ట్రాన్ని గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. దీనివల్ల కూటమి ప్రభుత్వం, ఆర్ అండ్‌బీ శాఖపై ప్రజల్లో సానుకూలత నెలకొందన్నారు. ఇటీవలి తుపాన్ ప్రభావంతో రాయలసీమ ప్రాం తంలో కొంత మేర రహదారులు బాగానే ఉన్నప్పటికీ, ఉత్తరాంధ్ర, కోస్తా, కృష్ణ, గుంటూరు జిల్లాలలో పాడైన రహదారులపై దృష్టి పెడుతున్నామని వివరించారు. గతంలో అధ్వానంగా ఉన్న రాష్ట్ర రహదారులకు నేడు మహర్దశ వచ్చిందన్నారు. ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దాదాపు రూ.2,500 కోట్ల మేర రహదారుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మరో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి అతి త్వర లో పనులు చేపట్టనున్నామని వివరించారు. ఆర్డీసీ సభ్యులపై రోడ్ల బాధ్యత ఉందని, స్థానికంగా ఆయా సభ్యుల పరిధిలో ఉన్న రహ దారుల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనునిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలు నిర్వహిస్తూ ఎన్‌డీబీ, నాబార్డ్ వంటి బ్యాంకులు ద్వారా రహదారు ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) మోడల్‌తో ప్రజలపై భారం పడకుండా రహదారులను అభివృద్ధి చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని పేర్కొన్నారు. అనంతరం మంత్రి సమక్షంలో 16 మంది రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ) సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు మంత్రి ప్రత్యే కంగా అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించి మెమెంటో లు అందజేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు, ఎండీ ఎల్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

11న మైనారిటీ సంక్షేమ, జాతీయ విద్యా దినోత్సవం

- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం
- 26 జిల్లాల కేంద్రాల్లో మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహణ
- ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డుల ప్రధానం
- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి
- భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల నిర్వహణపై మంత్రి సమీక్ష

అమరావతి (చైతన్యరథం): భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఈ నెల 11వ తేదీన మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్నది. ఇందుకు సంబంధించిన నిర్వహణ ఏర్పాట్లు, కార్యాచరణ అమలుకు సంబంధించిన అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులతో సుదీర్ఘంగా రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చర్చించారు. ఆదివారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, మైనారిటీ కమిషన్ కార్యదర్శి నిజాముద్దీన్, తదితరులతో మైనారిటీ, జాతీయ విద్యా దినోత్సవం విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి ఫరూక్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల కేంద్రాలలో కూడా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యాచరణకు శ్రీకారం చుట్టామని తెలిపారు. భారత స్వాతంత్ర సమరయోధుడు, దేశ మొదటి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషితో దేశంలో అత్యున్నతమైన విద్యా వ్యవస్థ ఉన్నతికి పునాదులు పడ్డాయన్నారు. మహనీయుడు ఆజాద్ జయంతి పురస్కరించుకొని నిర్వహిస్తున్న మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ఉర్దూ భాషాభివృద్ధికి విశిష్ట కృషి చేసిన వారికి అవార్డులు, జీవిత సాఫల్య అవార్డు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అవార్డులను అందజేయనున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

ఎలుకల దాడి ఘటనపై మంత్రి సత్యకుమార్ సీరియస్

- నిర్వహణ సంస్థకు షోకాజ్ నోటీసు జారీ

అమరావతి (చైతన్యరథం): ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులపై ఎలుకలు దాడి చేసిన ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తీవ్రంగా స్పందించారు. బాధ్యులైన హాస్టల్ వార్డెన్, నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ప్రైవేటు ఏజెన్సీ (పెస్ట్ అండ్ రోడెంటు కంట్రోల్ సర్వీసెస్) వారికి నోటీసులు జారీ చేయాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్‌ను ఆదివారం మంత్రి ఆదేశించారు. మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ స్పష్టంచేశారు. ఈ మేరకు డీఎంఈ వివరణ కోరుతూ సదరు ప్రైవేటు సంస్థకు షోకాజ్ నోటీసు జారీచేశారు. హాస్టల్ వార్డెనుకు వివరణ కోరుతూ మెమో ఇవ్వాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. హాస్టల్లోని పరిస్థితులపై పరిశీలన చేయిస్తున్నామని డీఎంఈ రఘునందన్ తెలిపారు

ఐకమత్యానికి ప్రతీక వన సమారాధనలు

- వన భోజనాల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- కాపు కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం



మచిలీపట్నం (చైతన్యరథం): పవిత్ర కార్తీకమాసంలో నిర్వహించే వన సమారాధనల్లో పాల్గొనడం అత్యంత సంతోషకరంగా ఉందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలో పలు వన సమారాధనల్లో మంత్రి పాల్గొన్నారు. కొండపల్లి ఎస్టేట్‌లో నిర్వహించిన కాపు సామాజిక వర్గీయుల ఆత్మీయ వేడుకలో పాల్గొన్నారు. నియోజక వర్గంలో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి తన వంతుగా రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. టీటీడీ కల్యాణ మండపంలో యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన సమారాధన వేడుకల్లో కొలుసు పార్థసారథితో కలిసి పాల్గొ న్నారు. గోకవరంలో ఆర్యవైశ్య వర్గీయుల వన సమారాధనల్లో పాల్గొన్నారు. వన సమారాధనల నిర్వహణతో సామాజిక సమస్య లపై చర్చ అభినందనీయమన్నారు. మానవ సంబంధాలు బలోపే తం కావడానికి ఇలాంటి వన సమారాధనలు కీలకంగా నిలుస్తా యి. నియోజకవర్గంలోని ప్రతి వర్గానికీ అండగా నిలుస్తాను. త్వరలోనే బందరు పోర్టును పూర్తి చేసుకుంటాం. స్థానికంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. అదే సమయంలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి యువత భవితకు బాటలు వేయబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అనంతపురంలో రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు

- కబడ్డీ పోటీలను ప్రారంభించిన మంత్రులు

అనంతపురం (చైతన్యరథం): నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో నిర్వహిస్తున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత పాల్గొన్నారు. విజయనగరం – చిత్తూరు జట్ల మధ్య కబడ్డీ ఫైనల్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. అంతర్జాతీయ భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిడంబి శ్రీకాంత్, స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తది తరులు పాల్గొన్నారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో మంత్రులు గ్రూప్ ఫొటో దిగారు.

సెకండరీ ఆసుపత్రులకు స్పెషలిస్ట్ వైద్యులు

- 142 పీహెచ్‌సీలకు 227 మంది నియామకం
- డీఎంఈ ఆసుపత్రులకు 30 మంది ట్యూటర్లు
- వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వుల జారీ

అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వ వైద్య సేవలు అందించడం లో కీలక పాత్ర వహించే సెకండరీ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీర్చే విధంగా 227 మంది పీజీ పూర్తి చేసిన వైద్యులు విధుల్లో చేరను న్నారు. ఇన్‌సర్వీస్ అభ్యర్థులుగా 12 సబ్జెక్టుల్లో పీజీ పూర్తి చేసిన 227 మందిని 142 సెకండరీ ఆసుపత్రుల్లో వైద్య ఆరోగ్య శాఖ నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆసుపత్రులు, సబ్జెక్టుల వారీగా ఈ తాజా పోస్టింగ్ వివరాలను సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్‌బాబు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ పద్మావతి...వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరించారు. వీరిలో 100 పీహెచ్‌సీల్లో 155 మంది స్పెషలిస్ట్ వైద్యులు త్వరలో విధు ల్లో చేరనున్నారు. 33 ఏరియా ఆసుపత్రుల్లో 60 మంది, 7 జిల్లా ఆసుపత్రుల్లో 10 మంది, 2 ఎంసీహెచ్ ఆసుపత్రుల్లో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులకు కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ఇచ్చారు. మొత్తం 227 మందిలో 35 మంది చొప్పున గైనకాలజిస్టులు, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్‌లు, 30 మంది జనరల్ సర్జరీ వైద్యులు, 26 మంది మత్తు వైద్యులు, 25మంది పిల్లల వైద్య నిపుణులు, 18మంది ఎముకల వైద్యులు, 17మంది రేడియా లజిస్టులు, 15మంది కంటి వైద్య నిపుణులు, 9 మంది ఈ ఎన్‌టీ స్పెషలిస్టులు సెకండరీ ఆసుపత్రుల్లో సేవలు అందించనున్నారు. సెకండరీ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్‌ల కొరత తీర్చే దిశగా జరిగిన పోస్టింగ్‌లపై మంత్రి సత్యకుమార్ హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 243 సెకండరీ ఆసుపత్రులుండగా 142 ఆసుపత్రుల్లో 227 మంది స్పెషలిస్టులు నియమితులయ్యా రు. అత్యధికంగా గూడూరు ఏరియా ఆసుపత్రికి నలుగురు స్పెషలిస్టులను కేటాయించారు. వీరిలో పిల్లల వైద్యుడు, రేడియా లజిస్ట్, చర్మవ్యాధి నిపుణుడు, పాథాలజిస్ట్ ఉన్నారు. 7 సీహెచ్‌సీలు, 6 ఏరియా ఆసుపత్రుల్లో ముగ్గురు చొప్పున స్పెషలిస్టులను నియమించారు. 31 సీహెచ్‌సీలకు ఇద్దరు చొప్పున మరో 13 ఏరియా ఆసుపత్రులకు ఇద్దరేసి, 3జిల్లా ఆసుపత్రులకు ఇద్దరు చొప్పున స్పెషలిస్టులను నియమించారు. మరో 97ఆసుపత్రులకు ఒక్కరేసి నిపుణులను కేటాయించారు. 2022-23లో ఇన్ సర్వీసు డాక్టర్లుగా వివిధ పీజీ కోర్సుల్లో చేరిన మొత్తం 257 మంది పీహెచ్‌సీ డాక్టర్లు తాజాగా పీజీ కోర్సులు పూర్తి చేయగా వారిలో 227 మందిని సెకండరీ ఆసుపత్రుల్లో నియమించారు.తగు ఖాళీలు లేనందున మిగిలిన 30మందిని డీఎంఈ ఆసు పత్రుల్లో ట్యూటర్లుగా నియమించారు.

మానవ, ఏనుగుల ఘర్షణ నివారణ..

అటవీ జంతువుల సంరక్షణకు 'హనుమాన్'

- ఈ ప్రాజెక్టును పకడ్బందీగా అమలు చేయాలి
- ప్రత్యేకమైన కాలపరిమితి, కార్యాచరణ అవసరం
- రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేలా చూడాలి
- ఏనుగుల సంచారంపై ఎప్పటికప్పుడు సమాచారం ప్రజలకు చేరాలి
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు

పలమనేరు (చైతన్యరథం): మానవులు, ఏనుగుల మధ్య సంఘర్షణను నివారించడంతో పాటు సరికొత్త సాంకేతికతతో అటవీ జంతువుల సంరక్షణ చేపట్టేందుకు రాష్ట్ర అటవీశాఖ రూపొందించిన 'హనుమాన్' (Healing And Nurturing Units for Monitoring, Aid & Nursing of Wildlife) ప్రాజెక్ట్ వివరాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలుసుకున్నారు. చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం, ముసలమడుగు వద్ద ఉన్న కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రానికి విచ్చేసిన పవన్‌కు 11 అంశాలతో కూడిన హనుమాన్ ప్రాజెక్ట్ ను అటవీశాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. హనుమాన్ ప్రాజెక్ట్ లోని ప్రతి అంశాన్ని ఆసక్తిగా విన్న పవన్ కళ్యాణ్ ప్రాజెక్టుని ముందుకు తీసుకువెళ్లడానికి అంశాల వారీగా నిర్దిష్ట కాలపరిమితి అవసరం అన్నారు. జంతువుల సంచారానికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేందుకు వీలుగా అధునాతన టెక్నాలజీతో కొత్త యాప్‌ను రూపొందించి మార్చి 3వ తేదీ లోపు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. హనుమాన్ ప్రాజెక్టుని ముందుకు తీసుకువెళ్లే అంశంపై అటవీశాఖతో పాటు పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. దీనిపై చర్చించేందుకు నవంబర్ 3వ వారంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. మానవులు, జంతువుల మధ్య సంఘర్షణను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రాష్ట్ర అటవీ శాఖ రూపొందించిన హనుమాన్ ప్రాజెక్టు బాగుందన్నారు. అయితే ప్రాజెక్టులోని ప్రతి అంశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కాల పరిమితి పెట్టుకోవాలి. ఏనుగులతో తీవ్రంగా దెబ్బ తింటున్న పంటల స్థానంలో ప్రత్యామ్నాయాలు ఎలా? దానికి రైతులు ఎలా ఒప్పించాలనే అంశాలపై దృష్టి సారించాలన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి తోటలు ఎక్కువ. అలాంటి వాటికి ఏనుగులు ఎక్కువగా ఆకర్షితమవుతున్నాయి. ఆ పంటల్లో మార్పులు తీసుకువస్తే రైతుల ఆదాయంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది అనే అంశాలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలి. తేనెటీగల పెంపకం, ఎకో టూరిజం అభివృద్ధి వంటి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలి. ఈ అంశంపై నవంబర్ మూడో వారంలో నిర్వహించే సమీక్షలో కూలంకషంగా చర్చిద్దామన్నారు.

ప్రత్యేక యాప్ సిద్ధం చేయండి

మానవ, వన్య ప్రాణి సంఘర్షణను తగ్గించేందుకు ఇప్పటికే అమల్లో ఉన్న గజ ప్రజా యాప్ స్థానంలో నూతన సాంకేతికతో ప్రత్యేక యాప్ ని సిద్ధం చేయండి. తమ పరిసర ప్రాంతాల్లో సంచరించే జంతువులు సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేలా ఆ యాప్ ఉండాలి. ఏనుగులకి ప్రత్యేక రేడియో కాలర్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు కేంద్రం నుంచి అనుమతి వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఏనుగుల సంచారం ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉంది? గుంపులుగా తిరిగే ఏనుగులతో పాటు ఒంటరి ఏనుగులు సమాచారం కూడా తెలిసేలా చూడండి. సాంకేతికతను వినియోగించి ఏ ప్రాంతంలో ఏనుగులకి ఈ రేడియో కాలర్ ఏర్పాటు చేస్తే అత్యధిక ప్రయోజనం ఉంటుందనుకుంటే వాటికి ఏర్పాటు చేయాలన్నారు.

గ్రామ స్థాయిలో సర్పమిత్ర వాలంటీర్లు

హనుమాన్ ప్రాజెక్టులో భాగంగా పట్టణాల్లో మాదిరి గ్రామాల్లోనూ జనావాసాల్లోకి వచ్చిన పాముల నుంచి ప్రజలకు హాని కలగకుండా సర్ప మిత్రలను ఏర్పాటు చేసేందుకు ప్రతి పంచాయతీ పరిధిలో వాలంటీర్లను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్టు అటవీ శాఖ అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. గ్రామ స్థాయిలో ముందుకు వచ్చే సర్పమిత్ర వాలంటీర్లకు అటవీ శాఖ నుంచి ప్రోత్సాహకాలు అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

ప్రజల నుంచి, పార్టీ శ్రేణుల నుంచి అర్జీల స్వీకరణ

పలమనేరు పర్యటనకి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి చిత్తూరు జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రికి ప్రజల నుంచి, జనసేన శ్రేణుల నుంచి అర్జీలు వచ్చాయి. అర్జీదారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలు

ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రం సందర్శన

మదపుటేనుగుల దాడుల నుంచి పంట పొలాలను, మనుషులను రక్షించేందుకు ప్రత్యేకంగా కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చిన కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదివారం సందర్శించారు. ముసలమడుగు వద్ద ఉన్న శిక్షణ కేంద్రానికి విచ్చేసిన ఆయన ఏనుగుల శిక్షణ, సంరక్షణ, తదితర అంశాలను స్వయంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక నుంచి తెచ్చిన నాలుగు కుంకీ ఏనుగులతోపాటు గతంలో ఇదే శిక్షణ కేంద్రంలో ఉన్న మూడు కుంకీలు ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాయి. శిక్షణలో కుంకీ ఏనుగులు చూపుతున్న మెళకువలు, ఇటీవల జరిగిన ఆపరేషన్ల తీరును అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కుంకీ ఏనుగులు ప్రత్యేకంగా చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

క్రమబద్ధంగా కుంకీ ఏనుగులు వరుసగా వస్తూ ఘీంకారం చేస్తూ పవన్ కళ్యాణ్‌కి సెల్యూట్ చేశాయి. అనంతరం అడవిలో లభ్యమయ్యే వివిధ రకాల కలపను ఏనుగుల సహాయంతో బయటకు తీసుకువచ్చే విధానాన్ని ప్రదర్శింప జేశారు. మానవ, ఏనుగుల మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు మదపుటేనుగుల గుంపు, నివాసాలు, పంట పొలాల వైపు వస్తున్నప్పుడు వాటిని ఎలా నియంత్రించాలో ప్రత్యక్షంగా కుంకీ ఏనుగుల చేత చేయించిన ప్రదర్శన ఆకట్టుకుంది. మదపుటేనుగులు అదుపు తప్పినప్పుడు వాటికి ప్రత్యేకంగా మత్తు ఇచ్చి వాటి కోపాన్ని ఎలా అణిచి వేస్తారు అన్నది పవన్ కళ్యాణ్‌కి మావటీలు చూపించారు. మత్తు ఇచ్చే ఇంజెక్షన్ గన్‌ను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఏనుగులకు ఆయన స్వయంగా బెల్లం ఆహారం అందించారు. అనంతరం గజరాజుల ఆశీర్వచనం తీసుకున్నారు.

ముసలమడుగు ఏనుగుల క్యాంపు ప్రారంభోత్సవం

అటవీ శాఖ ఆధ్వర్యంలో ముసలమడుగులో ఏర్పాటు చేసిన నూతన ఏనుగుల క్యాంపును పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అందుకు సంబంధించిన శిలా ఫలకాన్ని ప్రారంభించారు. ఏనుగుల క్యాంపులో ఏర్పాటు చేయనున్న గజారామం నగర వనానికి పునాదిరాయి వేశారు. సౌర శక్తితో పని చేసే వేలాడే అటవీ ఏనుగుల నిరోధక కంచె నిర్మాణానికి పవన్ కళ్యాణ్ పునాది రాయి వేశారు.

మియావకీ తరహా ప్లాంటేషన్‌కి శ్రీకారం

తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు పెంచడం ద్వారా అడవిని పెంపొందించే మియావకీ తరహా ప్లాంటేషన్‌కు ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రం వద్ద పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. 250 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్లాంటేషన్ ను ఏర్పాటు చేశారు. ఉసిరి మొక్కను నాటి పవన్ కళ్యాణ్ ఈ దట్టమైన అడవుల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీటరకు ఒక్కటి చొప్పున నాటిన మియావకీ ప్లాంటేషన్‌ను స్వయంగా మొబైల్ లో వీడియో తీసుకున్నారు. మధ్యన పొదలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారని అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మావటీలకి రూ.50 వేలు బహుమానం

కర్ణాటక ప్రభుత్వం నుంచి కుంకీ ఏనుగులను స్వీకరించేటప్పుడు వీటిని జాగ్రత్తగా చూసుకుంటామని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ విధంగానే పలమనేరు ఎలిఫెంట్ క్యాంపులో మావటీలు.. కుంకీల సంరక్షణ బాధ్యతలు చూసుకుంటున్నారు. వారి పని తీరు మెచ్చుకుంటూ పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులు రూ.50 వేలు బహుమానంగా అందించారు.

ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీ శాఖ సలహాదారు మల్లికార్జునరావు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, అనంతపురం, తిరుపతి ఫారెస్ట్ కన్జర్వేటర్లు యశోద బాయి, చిత్తూరు డీఎఫ్ఓ స్రుబ్బురాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన

- అదే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- పెట్టుబడుల కోసం దేశ, విదేశాలు తిరుగుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- విశాఖ భాగస్వామ్య సదస్సు ద్వారా 7.2 లక్షల ఉద్యోగాలు
- వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు శుభపరిణామం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

కనిగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలంలో ఈనెల 11న జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యుడు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ఆదివారం నాడు మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై మంత్రి అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డా. స్వామి మాట్లాడుతూ..వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్కులు, బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటుచేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈనెల 11న పీసీ పల్లితో పాటు రాష్ట్రంలో మరి కొన్ని ఎంఎస్ఎంఈ పార్కులను పర్చువల్ గా ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.

నిరుద్యోగ రహిత ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కాలికి బలపం కట్టుకొని దేశ విదేశాల్లో పర్యటిస్తున్నారన్నారు.

మంత్రి లోకేష్.. దీపావళి పండుగ నాడు కూడా కుటుంబ సభ్యులతో గడపకుండా పెట్టుబడుల కోసం విదేశాల్లో తిరుగుతూ కష్టపడుతున్నారు. విశాఖలో పెట్టుబడుల సదస్సు ద్వారా 7.2 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ఎంఓయూలు కుదుర్చుకోనున్నాం. వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుతో పాటు, త్వరితగతిన వెలుగొండ పూర్తికి ప్రత్యేక ప్రణాళికలతో జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి లోకేష్‌కి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు మంత్రి డా. స్వామి తెలిపారు.

కార్యకర్తలే టీడీపీ పటిష్టతకు పునాది

రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వెల్లడి

వీరఘట్టం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీని బలపర్చడమే తమ ప్రధాన లక్ష్యమని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులుడు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. పాలకొండ నియోజకవర్గంలోని వీరఘట్టం మండల కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ బలపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, కార్యకర్తల కృషి ద్వారానే పార్టీ పటిష్టత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పార్టీ కోసం శ్రమించిన, నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే పార్టీపై విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ బలపర్చడానికి ప్రతి స్థాయిలోనూ కార్యకర్తలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అలాగే మండల కమిటీలు, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీకి పంపించాలని సూచించారు.సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాకుళం జిల్లా డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ, నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు రాష్ట్ర కమిటీ కార్యదర్శి కర్ణనే అప్పలనాయుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి కృషి

గిద్దలూరు, (చైతన్యరథం): ప్రకృతిలోని అందాలను పరిరక్షించి, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రకాశం జిల్లా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆదివారం దిగువమెట్ట అటవీ ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన వనవిహారి ఉడెన్ కాటేజీలను ఆయన ప్రారంభించారు. తొలుత అక్కడ మొక్కలను నాటారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మానవుని జీవన విధానం, జీవనశైలి ప్రకృతి నుండే ప్రారంభమయిందని తెలిపారు. దిగువమెట్ట అటవీ ప్రాంతంలో జీవనం సాగించే కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు.

సీఎఫ్ ఎఫ్‌డీపీటీ బి.విజయ్‌కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ నిషా కుమారి, అనురాగ్, జి.విష్ణ్ణేష్, పి.అంక య్య, మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్ బైలడుగు బాలయ్య, గోడి ఓబులరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, టడీపీఅధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు పాలుగుళ్ల ప్రతాపరెడ్డి, దప్పిలి భాస్కర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు శానేషావలి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాలీశ్వరయ్య, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

13మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్

రాజాం, (చైతన్యరథం): సంతకవిటి మండలం తలతంపర గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోండ్రు మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని, ఆశయాలను ప్రతీ ఒక్క యువత ముందుకు తీసుకొని వెళ్ళాలన్నారు, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమాజ హితం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అణుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అతీతంగా అందరూ ఒకే తాటిపై నడిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.రాజాం పురపాలక సంఘం కమిషనర్ గా ఆకురాతి రామచం ద్రరావును ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.రాజాం టౌన్ 14వ వార్డులో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన కమిటీ హాల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రాజాం, పాలకొండ రోడ్డులో అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్న మామిడి తోటలో శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కు ఘనసత్కారం చేసారు. అనంతరం అనంతరం సంతకవిటి మండలంలో ఇజ్జుపేటకు చెందిన పుట్టాపు జగదీష్ అనే లబ్ధిదారుడికి 25వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు.బిళ్ళని చెందిన ఎస్ గణపతికి 49వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు.అనంతరం రాజాం తెదేపా కార్యాలయంలో రాజాం,రాజాం రూరల్, రేగిడి,వంగర మండలం కు సంబంధించిన 11మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసారు.రాజాం టౌన్ కు చెందిన గోరు పద్మకు 23వేల, రూ..920 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. ఎస్సీ కాలనీకి చెందిన ఎన్ రూప అనే మహిళకు 24వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. బొద్దాం గ్రామానికి చెందిన కె విజయలక్ష్మికి 20వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. ఆగురు గ్రామానికి చెందిన కోట అసిరమ్మకు 40వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. గురువాం గ్రామానికి చెందిన శాసన బాలయ్యకు 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. ఓని అగ్రహారం గ్రామానికి చెందిన ఎన్ యోగేందర్ కు 34వేల, రూ.. 883 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. రేగిడి మండలం, తాటిపాడు గ్రామానికి చెందిన ధర్మవరపు భావానికి 24వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. చిన్నచెర్ల గ్రామానికి చెందిన ఆదినారాయణ కు 55వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు.ఒప్పంగి గ్రామానికి చెందిన అల్లు దాలమ్మకు 71వేల, రూ.. 538 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. వంగర మండలం గీతనాపల్లి గ్రామానికి చెందిన ఎం లక్ష్మీకాంతం కు 1లక్షా, 25వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. కొప్పరవలసి కు చెందిన ఎస్ విశ్వేశ్వరికి 1 లక్ష, 10వేల , రూ.. 441 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్య రక్షణ కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నంది సూర్య ప్రకాశ రావు,గట్టి భాను, గురువాన నారాయణరావు, కిమిడి అశోక్ కుమార్, పిన్నింటి మోహనరావు, సుమల వెంకట మన్మధరావు, దూబ ధర్మరావు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, యు పి రాజు, చల్లా భుజంగరావు, వల్లూరి గణేష్, సమతం శ్రీను, మహేష్, చిన్న జగన్నాథం, రుగడ జగన్నాథం, వావిలపల్లి శ్రీను, కర్నేన మహేష్, కొరికాన సింహాచలం, ధనుంజయ, రాము, కూర్మయ్య, సూర్యనారాయణ, బెజ్జిపురపు రవి, డోలహరి, పెంకి గౌరీశ్వరరావు, మరిపి జగన్ మోహన్ రావు, పెంకి చైతన్య కుమార్, ఉరిటి సురేంద్ర, పొట్నూరు గోపి, సూర్యనారాయణ, అప్పలనాయుడు తదితరులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎస్... మంత్రి సవితా మజాకా...!

మనుషుల ప్రాణాలతో చెలగాటమాడతావా..? తాగి ఆటో నడుపుతున్న వ్యక్తిపై ఆగ్రహం, కేసు నమోదు చేయమని పోలీసులకు అప్పగింత

పెనుకొండ, (చైతన్యరథం): మానవత్వం చూపడంలో మాత్రమే కాదు... తప్పు చేసిన వారిని గట్టిగా హెచ్చరించడంలోనూ మంత్రి సవిత వెనుకాడరు. తాగి ప్రయాణికులతో కూడిన ఆటోను ఇష్టారాజ్యంగా నడుపుతున్నవ్యక్తిని మందలించిన సంఘటన ఇది. మనుషుల ప్రాణాలతో చెలగాటమాడడం సరికాదంటూ హెచ్చరించి ఆ మందుబాబును పోలీసులకు అప్పగించారు. తనకెందుకులే అని నిర్లక్ష్యం చూపకుండా, ఓ ప్రజాప్రతినిధిగా, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిగా మనిషి ప్రాణాలకున్న విలువను తెలుపుతూ తాగి ఆటో నడుపుతున్న మందుబాబుపై కఠినంగా వ్యవహరించిన మంత్రి సవితను స్థానికులు కొనియాడారు. వివరాల్లోకి వెళితే.... ఆదివారం అనంతపురంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పెనుకొండకు మంత్రి సవిత తిరుగు పయనమయ్యారు. పెనుకొండ పట్టణంలోకి మంత్రి కాన్వాయ్ ప్రవేశించిన సమయంలో ఓ ఆటో డ్రైవర్ ఇష్టారాజ్యంగా వాహనం నడుపుతున్నాడు. కాన్వాయ్ కు కూడా పదే పదే అడ్డంగా వస్తుండడంతో, అనుమానంతో మంత్రి సవిత ఆటోను ఆపారు. మద్యం మైకంలో ఉన్న డ్రైవర్ ను గుర్తించి, ఆగ్రహం వ్యక్తంచేశారు. 'తాగి ఆటో నడపం వల్ల నీతో పాటు వాహనంలో ఉన్న ప్రయాణికులు, రోడ్డుపై వెళ్లే వారి ప్రాణాలకు కూడా ప్రమాదముంది' అంటూ డ్రైవర్ పై మండిపడ్డారు. పెనుకొండ పట్టణ ఎస్ఐ వెంకటేశ్వర్లను పిలిచి, తాగి వాహనం నడుపుతున్న ఆటో డ్రైవర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో ఆటోతో పాటు మందుబాబును పోలీసులు స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేశారు.

తుపాను నష్టం అంచనాలకు కేంద్ర బృందాల పర్యటన

మొంథా నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందం ఏపీలో పర్యటించనుంది. టీమ్-2లో అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ కె.పోన్నుసామి, కేంద్ర జలవనరుల శాఖ, సీడబ్ల్యూసీ, హైదరాబాద్ నుంచి శ్రీనివాసు బైరి, కేంద్ర విద్యుత్ శాఖ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నుంచి డిప్యూటీ డైరెక్టర్ ఆర్తీ సింగ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా ఉన్నారు.

అమరావతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొంథా తుఫాన్ అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. తుఫాన్ దెబ్బకు వేల హెక్టార్ల పంటలు దెబ్బతినగా.. పలువురు ప్రాణాలు కోల్పోయారు. ముందుగానే కూటమి ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేయడంతో ప్రాణనష్టం నివారించగలిగారు. మూడ్రోజులపాటు నిత్యం అధికారులతో సమీక్షలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ నష్ట నివారణకు రాత్రింబవళ్లు కృషి చేశారు. అయితే, తుఫాన్ నష్టాన్ని అంచనా వేసేందుకు సోమవారం నుంచి కేంద్ర ప్రతినిధి బృందం ఏపీలో పర్యటించనుంది. రెండు టీములుగా విడిపోయి మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో పర్యటించనున్నారు.

టీమ్-1 సభ్యులు, పర్యటన..

టీమ్-1లో మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ పుసిమి బసు, కేంద్ర ఆర్థిక శాఖ నుంచి ఎఫ్‌సీడీ డిప్యూటీ డైరెక్టర్ మహేశ్ కుమార్, రోడ్లు రవాణా, హైవేలు విజయవాడ నుంచి ఈఈ శశాంక్ కుమార్ రాయ్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇస్రో హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్త సాయి భగీరథ్ ఉన్నారు. వీరంతా సోమవారం ఉదయం 10.30 గంటలకు ఏపీ సచివాలయం మొదటి బ్లాక్‌లో కార్యదర్శులు, విభాగాధిపతులతో సమావేశం అవుతారు. మొంథా తుఫానుపై ఏర్పాటు చేసిన పీపీటీ ప్రజెంటేషన్ ను తిలకిస్తారు. అనంతరం 11.15 గంటలకు ప్రకాశం జిల్లా ఒంగోలుకు బయలుదేరుతారు. మధ్యాహ్నం 2.30 సమయానికి ఆ జిల్లా అధికారులతో సమావేశమై పంటనష్టంపై ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తారు. మధ్యాహ్నం 3.15కు కొత్తపట్నం మండలం ఆలూరు గ్రామానికి బృంద సభ్యులు చేరుకుంటారు. 3.30 నుంచి 4 గంటల వరకూ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలు, కల్వర్టును పరిశీలిస్తారు.

అలాగే చేపల చెరువులకు జరిగిన నష్టాన్ని సైతం స్థానిక అధికారులను అడిగి తెలుసుకోనున్నారు. అనంతరం 4 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి ఒంగోలు ఎన్జీ పాడుకు చేరుకుంటారు. ఎన్జీపాడు, ఒమ్మెవరం గ్రామాలను సందర్శించి పంటనష్టాన్ని అంచనా వేడయంతోపాటు రైతులతో మాట్లాడనున్నారు. సాయంత్రం 6 గంటలకు చీరాల చేరుకుని అక్కడి గెస్ట్ హౌస్ లో రాత్రి బస చేయనున్నారు. మంగళవారం ఉదయం 9.30కు తిరిగి పర్యటన ప్రారంభించి రామవరం చేరకుంటారు. రామవరంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఓడరేవు చేరుకోనున్నారు. అక్కడా పంటనష్టాన్ని పరిశీలించనున్నారు. అనంతరం 11 గంటలకు బాపట్ల కలెక్టరేట్ కు చేరుకుని జిల్లా అధికారులతో సమావేశం కావడంతోపాటు పంటనష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను తిలకించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి అమరావతి సచివాలయానికి కేంద్ర బృందం చేరుకోనుంది. మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తమ పరిశీలనలకు సంబంధించిన సమాచారాన్ని వివరించనున్నారు.

టీమ్-2 సభ్యులు, పర్యటన

మొంథా నష్టాన్ని అంచనా వేయడానికి మరో కేంద్ర బృందం సైతం ఏపీలో పర్యటించనుంది. టీమ్-2లో అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ కె.పోన్నుసామి, కేంద్ర జలవనరుల శాఖ, సీడబ్ల్యూసీ, హైదరాబాద్ నుంచి శ్రీనివాసు బైరి, కేంద్ర విద్యుత్ శాఖ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నుంచి డిప్యూటీ డైరెక్టర్ ఆర్తీ సింగ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా ఉన్నారు. వీరు సోమవారం ఉదయం 10.30 గంటలకు ఏపీ సచివాలయానికి చేరుకుంటారు. బ్లాక్ వన్‌లో సెక్రటరీలు, హెచ్‌వోడీలతో మాట్లాడడంతోపాటు మొంథా తుఫానుపై పీపీటీలను తిలకించనున్నారు. 12 గంటలకు కృష్ణా జిల్లాకు చేరుకుని 12.30కు కంకిపాడు మండలం పునాధిపాడులో వరిచేలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేస్తారు.మధ్యాహ్నం ఒంటి గంటకు గన్నవరం చేరుకుని పంట నష్టంపై ఎంపీడీవో ఆఫీసులో ఏర్పాటు చేసిన పొటో ఎగ్జిబిషన్ తిలకిస్తారు. మధ్యాహ్నం 2.30కు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేరుకుని క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలిస్తారు. అనంతరం 5.30కు తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం వెంకటాయపాలెం నుంచి చిట్యాల వరకూ నష్టపోయిన పంటలను పరిశీలిస్తారు. రాత్రి 7 గంటలకు రాజమహేంద్రవరం చేరుకుని అక్కడే బస చేస్తారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలమూరు మండలం పెనికేరు వెళ్లి అక్కడా పొలాలను పరిశీంచనున్నారు. 10.15కు కొత్తపేట మండలం మద్దులమీరకలో నష్టపోయిన అరటిపంటను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 2.30కు తిరిగి ఏపీ సచివాలయానికి చేరుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రితోపాటు అధికారులకి తమ పరిశీలనల సారాంశాన్ని వివరించనున్నారు.

వన సమారాధనలతో ఐక్యత

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

కాకినాడ రూరల్, (చైతన్యరథం): కార్తీక మాసం సందర్భంగా కాకినాడలో రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాకినాడ ఎంపీ శ్రీనివాస్, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ రాజా, ఎమ్మెల్సీలు పేరా బత్తుల రాజశేఖర్, కర్రీ పద్మశ్రీ, తోట సుధీర్, రెడ్డి అనంత కుమారి, మాజీ ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు, పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ హిందూవులకు అత్యంత పవిత్రమైన కార్తీకమాసములో ఏర్పాటుచేసిన వన సమారాధన లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇదే ఐక్యత ఎల్లప్పుడూ కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో గెలిచిన విజేతలకు మంత్రి సుభాష్ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.

ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ తోపాటు ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు

గానగంధర్వుడి విగ్రహావిష్కరణ

జంగారెడ్డిగూడెం, (చైతన్యరథం): జంగారెడ్డిగూడెం పట్టణం అశ్వారావుపేట రోడ్డులో ఏర్పాటు చేసిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఆయన తనయుడు ఎస్పీ చరణ్ ఆదివారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయుడు కుండా శ్రీరామ శాస్త్రి, బాలసుబ్రహ్మణ్యం అభిమానులు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ ఉత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ పాఠశాలలో సంగీత విభావరి నిర్వహించారు. అభిమానులు పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కనకదాసు విగ్రహం వితరణ

కురబల కోరిక మేరకు అందజేసిన మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం తూముచెర్ల గ్రామానికి చెందిన కురుబ కులస్తులు మంత్రి సవితను పెనుకొండ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కనకదాసు విగ్రహాన్ని అందజేయాలని కులస్తులు కోరారు. వెంటనే స్పందించి విగ్రహాన్ని తన తండ్రి స్వర్గీయ సంజీవరెడ్డి రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు కురబ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగుల అభివృద్ధికి కూటమి కృషి

ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు వెల్లడి

భీమడోలు, (చైతన్యరథం): దివ్యాంగుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఆదివారం భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో 60మంది దివ్యాంగులకు సన్నబియ్యం, పండ్లను ఏపీ అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు సమకూర్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. అనంతరం శ్రీవిద్యాలయ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్తిక వనసమారాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

గొల్లపూడి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి

విజయవాడ, (చైతన్యరథం): గొల్లపూడి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. ఆదివారం గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వెంకట వసంత కృష్ణప్రసాద్ సందర్శించారు. పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. గొల్లపూడి మార్కెట్ యార్డులో రైతు కొనుగోలు సేవా కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. గొల్లపూడి మార్కెట్ యార్డులో రూ. 1.50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. సీఎం చంద్రబాబు గొల్లపూడి యార్డులో వివిధ పనులకు రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. మార్కెట్ యార్డుకి శాశ్వత ఆదాయాన్ని తీసుకువచ్చే 90 దుకాణాల నిర్మాణ పనులు 85 శాతం పూర్తి అయ్యాయని ఎంపీ చిన్నివెల్లడించారు.

పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి, అధికారులతో కలసి పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తదితరులు

అమ్మవారి సమాచారం భక్తులకు అందుబాటులో ఉంచాలి

పోలీసు యంత్రాంగానికి విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశం

విజయవాడ, (చైతన్యరథం): భవానీదీక్షల విరమణకు విచ్చేసే భక్తుల కోసం గత ఏడాది రూపొందించిన యాప్‌ను మరింతగా ఆధునికీకరించి, ముందస్తు సమాచారం, అమ్మవారి దర్శనం వివరాలు అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. శనివారం భవానీదీక్షల విరమణ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, గిరి ప్రదక్షిణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. డిసెంబరు 11 నుంచి 15 వరకు జరిగే దీక్షల విరమణ జాగ్రత్తలపై అధికారులకు ఆయన సూచనలు చేశారు.

ప్రసాదాలు త్వరితగతిన అందేలా చూడాలన్నారు.

పార్కింగ్ ప్రదేశాలు, వైద్య శిబిరాలు, తాగునీరు, సమాచార కేంద్రం, గిరి ప్రదక్షిణ, దర్శన సమయాలు, పూజా విధానం తదితరాలన్నీ యాప్ లో ఉండేలా చూసుకోవాలని సూచించారు. భక్తులు త్వరితగతిన క్యూలైన్లలో కలిసేలా అవసరమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీ కృష్ణకాంత్ పాటిల్, దుర్గగుడి ఈవో శీనానాయక్, ఏడీసీపీ జి.రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, సీఐ గురుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సన్నిధిలో అన్నదానం

అనంతపురం, (చైతన్యరథం): అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో గడిపారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వెళ్లారు. సుబ్రమణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని శ్రీ మంజునాథస్వామి, పార్వతి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ పండితులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

చెక్కులు అందజేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గంలో 21మందికి మంజూరైన రూ.15లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ పాల్గొన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి లేఖలు పంపించిన నెల రోజుల లోపే వాటిని మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కూటమి ప్రభుత్వానికి రూరల్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు జలదంకి సుధాకర్, మన్నెం పెంచల నాయుడు, మన్నేపల్లి రఘు, షంషుద్దీన్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో ఆలయాల అభివృద్ధి

పాలకవర్గాలకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు పిలుపు

గన్నవరం, (చైతన్యరథం): దాతల సహకారంతో ఆలయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలోని వెంకమ్మ పేరంటాల అమ్మవారి ఆలయానికి నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం ఉదయం ఆలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావు, చైర్మన్ పట్టపు వెంకటేశ్వరావుతో పాటు మరో 10 మంది కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..., గ్రామంలోని ప్రధాన నాయకులు అందరూ చైర్మన్ పదవికి వెంకటేశ్వరరావు పేరును సూచించారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని నూతన పాలకవర్గ సభ్యులను కోరారు. ఆలయ ఆవరణలో పాదరక్షలు విడిచిపెట్టడం క్షమార్హం కాదన్నారు. తక్షణమే ఆలయం వెలుపల పాదరక్షలు పెట్టేందుకు స్టాండ్ ఏర్పాటు చేయాలని, ఆలయ ఆవరణను టైల్స్ తో ఫ్లోరింగ్ చేయించాలని, ఆలయానికి వచ్చే భక్తులకు టాయిలెట్ ల సౌకర్యం కల్పించాలని నూతన కమిటీకి సూచించారు.

ఈ ఆలయానికి రూ. 28 లక్షల నిధులు ఉన్నాయని వాటితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి నిధులు చాలకపోతే ప్రయివేటు సంస్థల నుంచి సిజిఎఫ్ నిధులతోపాటు, దాతల సహకారం తీసుకొవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తాను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలతో పోల్చుకుంటే గన్నవరం నియోజకవర్గానికి నామినేటెడ్ పదవుల పంపకంలో తీరని అన్యాయం జరిగిందని ఇక ముందు ప్రభుత్వం నియమించే కమిటీల్లో గన్నవరం నియోజకవర్గానికి ఎక్కువ పదవులు వచ్చేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానని కూటమి శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఇతర నియోజకవర్గాల కన్నా గన్నవరం నియోజకవర్గం భిన్నమైందని ఇక్కడ పార్టీ శ్రేణులు ఎన్నో అరాచకాలు ఎదురొడ్డి నిలిచి పార్టీ కోసం కష్టపడి పని చేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారని వీరికి నామినేటెడ్ పదవులు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ కు నామినేటెడ్ పోస్టు ఇవ్వటంలో జాప్యం జరిగిందన్నారు. పదవుల కోసం ఎదురు చూడకుండా పార్టీ కోసం కష్టపడుతున్న బండ్రెడ్డి రామకృష్ణను అందరూ ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా పదవులు లభిస్తాయని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. వైసిపి నుంచి తనతో పాటు ఎంతోమంది పార్టీ మారారని మరి ఎవరికి నామినేటెడ్ పదవులు రాలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే వెంకట్రావ్ గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, డాక్టర్ దాసరి బాలవర్ధన్ రావు, గన్నవరం ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, కూటమి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, సర్నాల బాలాజీ, కొల్లా ఆనంద్, బొప్పన హరికృష్ణ, నబిగాని కొండ, మాధవి, కుమారి, బొమ్మసాని అరుణ, అద్దేపల్లి సాంబూ, కొంగన రవి, గుజ్జర్లపూడి బాబురావు, ఫణి, శ్రీరామ్ తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, 48 లబ్ధిదారులకు రూ.37.21 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కందుకూరు, (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కందుకూరు శాసనసభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా తీసుకెళ్తూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందిస్తున్నారు అని తెలిపారు. ఇప్పటివరకు కందుకూరు నియోజకవర్గంలో 777 మంది లబ్ధిదారులకు రూ.6.30 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. పేదల ఆరోగ్య రక్షణకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కందుకూరు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మా వంటి పేద కుటుంబాలకు పెద్ద ఆపదలో చేయూతనిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

వలేటివారిపాలెం మండలం 13 మంది లబ్ధిదారులకు 6.75 లక్షల రూపాయలు. లింగసముద్రం మండలం 15 మంది లబ్ధిదారులకు 8.08 లక్షల రూపాయలు, గుడ్లూరు మండలం 8 మంది లబ్ధిదారులు 3.66 లక్ష రూపాయలు ఉలవపాడు మండలం 12 మంది లబ్ధిదారులకు 18.72 లక్షల రూపాయలు,మొత్తం 48 మంది లబ్ధిదారులకు 37.21 లక్షల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, నాదెళ్ల వెంకటరమణయ్య పాల్గొన్నారు..

నిబద్ధతకు నిలువుటద్దం గౌడసమాజం

కార్తీక వనసమారాధనలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెల్లడి

కావలి, (చైతన్యరథం): కావలి రూరల్ మండలం ఆమదాలదిన్నె గ్రామంలో గౌడ సంఘీయుల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై, సాంప్రదాయ పద్ధతిలో వనభోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గౌడ సంక్షేమ సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, యువత ఘన స్వాగతం పలికారు.జయజయధ్వానాలతో సభ ప్రాంగణం సందడి చేసింది. సభా ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శివలింగానికి వ ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల సుఖశాంతులు కోరుకున్నారు.పూజ అనంతరం “జ్యోతి ప్రజ్వలన” కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పాల్గొని, సమాజ ఐక్యతకు నాంది పలికారు.గౌడ సంఘం 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్థానిక ప్రజలతో ముచ్చటించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. సభా వేదికపై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధత, మాట ఇస్తే తప్పని గుణం గౌడ సామాజికవర్గానిదన్నారు. తాను రాజకీయంగా ఎదగడంలో గౌడ సమాజం కీలక పాత్ర పోషించిందన్నారు. తన విజయంలో మీ అందరి ఆశీస్సులు,మద్దతు ఉన్నందునే ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. జీవితాంతం గౌడ కులం కులస్థులకు రుణపడి ఉంటానన్నారు. సమాజ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. అందులో ప్రతి కులం, ప్రతి వర్గం సమాన భాగస్వామ్యం కలిగి ఉండాలన్నారు. మన సమాజ ఐక్యతే మన బలం,” అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే గారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.మహిళలు కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏళ్లనాటి కల.. వీపీఆర్ కృషితో నెరవేరిన వేళ..!

జాతీయ రహదారి - 16 పై చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద వెహికల్ అండర్‌పాస్ ఏర్పాటుకు 115 కోట్ల మంజూరు, సీఎం చంద్రబాబుకు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): నిత్యం ట్రాఫిక్ సమస్యలు.. తరచూ రోడ్డు ప్రమాదాలు.. రహదారి దాటాలంటే డేంజర్ బెల్స్.. ఇది ఇప్పటివరకు జాతీయ రహదారి - 16 పై చింతారెడ్డిపాలెం జంక్షన్ పరిస్థితి. ఇకపై ఆ పరిస్థితుల్లో మార్పులు రానున్నాయి. నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అవిశ్రాంత శ్రమతో కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి - 16 చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద వెహికల్ అండర్‌పాస్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. దీనికోసం ఏకంగా రూ.115 కోట్లు కేటాయించింది. ఇన్నాళ్లు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పడిన కష్టానికి ఫలితం దక్కినట్లయింది. దాంతో స్థానిక ప్రజలు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 4 సార్లు నితిన్ గడ్కరీతో సంప్రదింపులు

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. ఎంపీగా గెలిచినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో జాతీయ రహదారులపై ఉన్న సమస్యలు, చింతారెడ్డిపాలెం వద్ద వెహికల్ అండర్‌పాస్ ఏర్పాటు వంటి అంశాలపై కేంద్ర జాతీయ రహదారుల అభివృద్ధి శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో 4 సార్లు ఢిల్లీలో భేటీ అయి మాట్లాడారు. తొలిసారి జులై 24, 2024న ఢిల్లీలో నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. చింతారెడ్డిపాలెం జంక్షన్ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. అలాగే జులై 25న ఇదే సమస్యను లోక్‌సభలో ప్రస్తావించారు.

నాలుగుసార్లు కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ

అనంతరం సెప్టెంబర్ 5, 2024న కేంద్ర రహదారుల అభివృద్ధి విభాగం డైరెక్టర్ జనరల్ సారంగితో భేటీ అయి సమస్యను వివరించారు. అలాగే నవంబర్ 27, 2024న ఒకసారి, డిసెంబర్ 18, 2024న మరోసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఇటీవల ఆగస్టు 18న రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారితో కలిసి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. జిల్లాలో జాతీయ రహదారుల సమస్యల పరిష్కారం, వెహికల్ అండర్‌పాస్ ఏర్పాటుపై ప్రత్యేకంగా చర్చించారు.

నిత్యం భయం.. భయం. ఎట్టకేలకు అభయం

జాతీయ రహదారి-16 నుంచి నెల్లూరు నగరంలోకి ప్రవేశించేందుకు చింతారెడ్డిపాలెం జంక్షన్ చాలా కీలకమైంది. నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు ఈ జంక్షన్ గుండా వెళుతుంటాయి. సమీపంలోనే ప్రముఖ మెడికవర్ హాస్పిటల్ ఉంటడంతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఈ జంక్షన్ ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు.

ఇంతటి కీలకమైన జంక్షన్ ట్రాఫిక్‌కు ప్రధాన అడ్డంకిగా ఉంటూ.. ప్రమాదాలు జరుగుతున్నాయి. దాంతో ఇక్కడ వెహికల్ అండర్ పాస్ కోసం ప్రజల నుంచి భారీ డిమాండ్ ఉంది. దీని ప్రాధాన్యతను, ప్రజల డిమాండ్‌ను గుర్తించిన ఎంపీ వేమిరెడ్డి.. పట్టువిడువని విక్రమార్కుడిలా కేంద్ర మంత్రిని పలుమార్లు కలిశారు. జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ ఏర్పాటుకు ఒప్పించి 115 కోట్ల నిధులు మంజూరు చేయించేలా శ్రమించారు. దాంతోపాటు ప్రతిపాదిత చింతారెడ్డిపాలెం జంక్షన్ వెహికల్ అండర్ పాస్ నుంచి ముత్తుకూరు రోడ్ వరకు జాతీయ రహదారి - 16కు ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయనున్నారు.

సీఎం, కేంద్రమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు

చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గారికి, సీఎం చంద్రబాబు నాయుడు గారికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇన్నాళ్లకు ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని చెప్పారు. ఇకపై ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల బెడత తప్పుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా క్షేమమే ధ్యేయంగా మరింత ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. చింతా రెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడితే ప్రమాదాల నివారణతో పాటు రాకపోకలకు సులువుగా ఉంటుందని, భయం గుప్పిట్లో బతుకుతున్న తమకు.. అభయం దొరికిందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ కలను నిజం చేస్తున్న ఎంపీ వేమిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజారోగ్య పరిరక్షణే సీఎం చంద్రబాబు లక్ష్యం

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 38 లక్షల విలువైన చెక్కులను, ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పంపిణీ చేశారు. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు పాలు కాకూడదన్న సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ప్రజలకు సకాలంలో చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తోందని మంత్రులు చెప్పారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను అధికారులతో కలిసి పరిశీలించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

9గంటల్లో 9999 చీర బ్యాగుల పంపిణీ

ప్లాస్టిక్ నిర్మూలన కోసం దగ్గుపాటి ఫౌండేషన్ ప్రపంచ రికార్డ్, టవర్ క్లాక్ వద్ద బ్యాగ్ లు పంపిణీ చేసిన దగ్గుపాటి అశ్రిత

అనంతపురం, (చైతన్యరథం): ప్లాస్టిక్ రహిత అనంత కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని దగ్గుపాటి ఫౌండేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒకేరోజు ప్రపంచ రికార్డు సాధించేలా పదివేల చీర బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దగ్గుపాటి ఫౌండేషన్ తో పాటు అనంతపురం డిస్కవరీ, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టవర్ క్లాక్ వద్ద జరిగిన కార్యక్రమంలో దగ్గుపాటి అశ్రిత, డిస్కవరీ అనిల్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్ తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలకు ఉచితంగా చీర బ్యాగులు అందజేస్తూ ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా వ్యతిరేకించాలని కోరారు. ప్రజలు కూడా ఈ బ్యాగ్ లు తీసుకొని దగ్గుపాటి ఫౌండేషన్ చూపుతున్న చొరవను అభినందించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ఆశ్రిత మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎవరూ వాడవద్దని విజ్ఞప్తి చేశారు. మానవాళికి ప్లాస్టిక్ అన్నది ఒక ప్రమాదకారిగా మారిందని.. దీని నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. దగ్గుపాటి ఫౌండేషన్ తరపున తమవంతుగా ఒకే రోజులో 9 గంటల్లో 9999 బ్యాగులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 4గంటల్లోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారం లేకుండా ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యం కాదని.. ఇందుకోసం ప్రజల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనలో తమ వంతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. డిస్కవరీ అనిల్ మాట్లాడుతూ 4 నెలల క్రితం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని.. ఇప్పటికే 51 వేల బ్యాగులు అందజేసినట్లు తెలిపారు. ఇవాళ ఒక్కరోజే 140 మంది టైలర్లను ఏర్పాటు చేసి పదివేల బ్యాగులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంట్లో ఒక పాత చీర ఉంటుందని దానిని ఉపయోగించి ఇలాంటి బ్యాగులు తయారు చేసుకోవచ్చన్నారు. రానున్న రోజుల్లో ప్లాస్టిక్ రహిత కప్పులను కూడా తయారు చేస్తున్నట్లు చెప్పారు. స్వచంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజల సహకారం ఉంటేనే ప్లాస్టిక్ నిర్మూలించగలుగుతామన్నారు. ఇంటి నుంచి వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరు బ్యాగ్ తెచ్చుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. అప్పుడే ప్లాస్టిక్ కవర్లు వాడకం తగ్గుతుందన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్ర వైపు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి ఫౌండేషన్ సభ్యులు బోయపాటి లావణ్య, కోనంకి స్నేహ, డిస్కవరీ అనంతపురం టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కులను కాపాడాలి

గుడిపూటికి సన్మానంలో కోరిన రాయలసీమ నాయకులు

అనంతపురం, (చైతన్యరథం): స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల సాధికారక ఫోరం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల కార్పొరేషన్ చైర్మన్ గడుపూటి నారాయణ స్వామితో సమావేశం నిర్వహించారు. పలు దివ్యాంగుల హక్కులు గురించి చర్చించి పలు విషయాలపై చర్చించారు. అనంతరం చైర్మను సన్మానించారు, ఈ కార్యక్రమంలో డీఈఎఫ్ రాష్ట్ర నాయకులు, ఆదోని నియోజకవర్గం నుంచి రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఆర్డీటీలో అట్టహాసంగా క్రీడా సంబరాలు

అనంతపురం, (చైతన్యరథం): ఆర్డీటీ స్టేడియంలో ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు రాష్ట్రస్థాయి రెవెన్యూ స్పోర్ట్స్, సాంస్కృతిక ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్‌తో కలసి వీక్షించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలెక్టర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర రెవిన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం డైరెక్టర్ మాంచూ ఫెరర్ అధికారులు, రెవెన్యూ డిపార్ట్మెంట్ నేతలు హాజరయ్యారు. క్రీడా పోటీలో మొత్తం 26 జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన రెవిన్యూ క్రీడా పోటీలు

అనంతపురం, (చైతన్యరథం): నగరంలో రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్డిటి స్టేడియం వేదికగా మూడు రోజులుగా జరుగుతున్న ఏడవ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, సవితమ్మతో పాటు, అనంతపురం ఎంపీ, సహచర ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి రెవెన్యూ సిబ్బంది, అధికారులు అనంతపురం వచ్చి ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొన్నారన్నారు. అనంతపురంలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకొచ్చిన ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డీటీ సంస్థ కూడా ఈ రెవెన్యూ పోటీలకు ఎంతో సహకారం అందించిందన్నారు. అత్యంత పని ఒత్తిడి ఉన్న విభాగాల్లో రెవెన్యూ శాఖ చాలా కీలకమైనదని వారు మూడు రోజుల పాటు అంతా కలిసి ఇలా క్రీడా పోటీల్లో పాల్గొనడం ఎంతో మానసికోల్లాసాన్నిచ్చిందన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నీ ప్రాధాన్యత వారిగా చెల్లిస్తుందన్నారు. రానున్న రోజుల్లో వారికి ఇచ్చిన అన్ని హామీలు ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్స్ అరెస్ట్

త్వరలో విదేశాల నుంచి ఇండియాకు..

న్యూఢిల్లీ: విదేశాల్లో ఉంటూ ఇండియాలో నేర కార్య కలాపాలు సాగిస్తున్న ఇద్దరు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్స్ ను ఇండియన్ సెక్యూరిటీ ఏజెన్సీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో సెక్యూరిటీ ఏజెన్సీ అధికారులతో పాటు హర్యానా పోలీస్ శాఖకు చెందిన పోలీసులు కూడా పాల్గొన్నారు. మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్‌లో ఒకడైన వెంక టేష్ గార్గ్‌ను జార్జియాలో అరెస్ట్ చేశారు. మరో గ్యాంగ్‌స్టర్ భాను రానాను యునైటెడ్ స్టేట్స్‌లో అదుపులోకి తీసుకున్నా రు. అత్యంత ప్రమాదకరమైన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో భాను రానాకు సంబంధాలు ఉండటం గమనార్హం. ఈ ఇద్దరినీ అతి త్వరలో విదేశాల నుంచి ఇండియాకు తీసుకు రానున్నారు. కాగా, ఇండియాకు చెందిన 12 మందికి పైగా గ్యాంగ్‌స్టర్స్ విదేశాల్లో ఉంటున్నారు. అక్కడినుంచి ఇండియాలో తమ నేర కార్యకలాపాలను సాగిస్తున్నారు. కిమినల్స్‌ను పనిలో పెట్టుకుని సిండికేట్ నడుపుతున్నారు. వెంకటేష్ గార్గ్, భాను రానాల అరెస్ట్‌తో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో విస్తుపోయే విషయాలు బయటపెడుతున్నారు.

గ్యాంగ్‌స్టర్స్ నేర చరిత్ర ఇదీ..

వెంకటేష్ హర్యానాలో జన్మించాడు. అతడిపై ఇండియా లో 10కి పైగా కేసులు ఉన్నాయి. బహుజన్ సమాజ్ పార్టీ నేత హత్య తర్వాత జార్జియా పారిపోయాడు. అక్కడినుంచి ఇండియాలో తన నేర కార్యకలాపాలు సాగిస్తున్నాడు. హర్యానా, రాజస్తాన్, ఢిల్లీతో పాటు ఉత్తర భారతదేశంలోని మిగిలిన రాష్ట్రాల నుంచి క్రిమినల్స్‌ను పనిలో పెట్టుకు న్నాడు. వారి సాయంతో ఇండియాలో నేరాలకు పాల్పడు తున్నాడు. ఇక, భాను రానా విషయానికి వస్తే.. రానాకు బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నాయి. కర్నల్ ప్రాంతా నికి చెందిన రానాపై కూడా పెద్ద సంఖ్యలో కేసులు ఉన్నా యి. హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల్లో ఇతడు నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. పంజాబ్‌లో గ్రెనేడ్ దాడి జరిగిన సమయంలో రానా పేరు దేశవ్యాప్తంగా తెగ చక్కర్లు కొట్టింది.

నా ప్రాణానికి ముప్పు ఉంది

లాలూ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్

పాట్నా: జనశక్తి జనతాదళ్ వ్యవస్థాపకుడు, లాలూప్ర సాద్ యాదవ్ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తన ప్రాణాలకు ముప్పు ఉందని, శత్రువులు తనను చంపవచ్చ ని ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఆ శత్రువులు ఎవరనేది ఆయన వెల్లడించలేదు. దీనికి ముందు కూడా తన ప్రాణాలకు ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేయడంతో ఆయనకు కేంద్ర హోంశాఖ వై-ప్లస్ కేటగిరి భద్రత కల్పించింది. 'నా భద్రతను పెంచారు. నాకు ముప్పు ఉంది. నా శత్రువులు చంపినా చంపవచ్చు. ప్రతి ఒక్కరూ శత్రువులాగానే కనిపిస్తున్నారు' అని ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ అన్నారు. నవంబర్ 2న కూడా ఇదే రకమైన ఆందోళనను ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రస్తావిస్తూ, తన భద్రతను పెంచాలని ప్రధాన మంత్రి నంద్ర మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తన తమ్ముడు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ 36వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు తేజ్ ప్రతాప్ శుభా కాంక్షలు తెలిపారు. తేజస్వికి మంచి భవిష్యత్తు ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు చెప్పారు. తేజ్ గత మేలో ఒక మహిళతో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు 'ఫేస్‌బుక్' పోస్టులో వెల్లడించడంతో ఆర్జేడీలో కలకలం రేగింది. దీంతో ఆయనను పార్టీ నుంచి ఆర్జేడీ బహిష్కరించింది. దాంతో ఈ ఏడాది బీహార్ ఎన్నికలకు ముందు తేజ్ సొం తంగా జేజేడీ పార్టీని ఏర్పాటు చేసి మహువా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీకి దిగారు.

రైల్వే టికెట్ బుకింగ్‌లో కొత్త రూల్

ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్‌లో ఉదయం 8:00 నుంచి 10:00 గంటల వరకు రిజర్వేషన్ టికెట్లు బుక్ చేయాలంటే ఖాతా తప్పనిసరిగా ఆధార్‌తో లింక్ అయి ధృవీకరించబడి ఉండాలి. బినా ఆధార్ వెరిఫికేషన్ ఉన్న వారు ఈ టైమ్‌లో టికెట్ బుక్ చేయలేరు. అయితే 10 గంటల తర్వాత సాధారణంగా బుక్ చేసుకోవచ్చు. ఈ రూల్ కేవలం ఆన్‌లైన్ బుకింగ్‌కు మాత్రమే వర్తిస్తుంది. రైల్వే కౌంటర్లలో టికెట్ తీసుకునే వారికి ఇందులో ఎలాంటి పరిమితి లేదు.

ఓట్ల చోరీ అడ్డుకుంటే
బీహార్‌లో మాదే విజయం

◆ రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు

భాజపా, ఆరెస్సెస్ దేశాన్ని విభజించేందుకు యత్నిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 'ఇండియా' కూటమి మాత్రం దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తోందన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజు కిషన్ నిర్వహిం చిన సభలో ఈ మేరకు ప్రసంగించారు. రాష్ట్రంలో ఓట్ల చోరీని అడ్డుకుంటే.. 100 శాతం ఇండియా కూటమిదే అధికారమని పేర్కొన్నారు. "కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీపై ఆధారాలు చూపించాం. కానీ.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌లు సమాధానం ఇవ్వలేకపో యారు. ఎందుకంటే.. వాస్తవాలన్నీ ఇప్పు డు ప్రజల ముందుకు వచ్చాయి. మోదీ, అమిత్‌షాలు దేశంలో ఎక్కడికెళ్లినా.. చివరకు 'ఓట్ల చోరీ' విషయం లో దొరికి పోతారు" అని వ్యాఖ్యానించారు. ఓట్ల చోరీని అడ్డుకుం టే బీహార్‌లో 'ఇండియా' కూటమి ప్రభుత్వం ఏర్ప డుతుందన్నారు. దీని కోసం యువత, రైతులు, కార్మికు లంతా కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చా రు. "దేశంలో ప్రధాని మోదీ, బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఉపాధిని నాశనం చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కోరుకోవడం లేదు. స్థానికంగా అనేక పంటలు పండుతాయి. కానీ, 20 ఏళ్లలో ఒక్క ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ను ఏర్పాటు చేయలేదు. ఎప్పుడైనా ప్రజలతో మాట్లాడితేనే కదా.. వారి అవసరాలు తెలుసు కునేది" అని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రంలో విద్యారంగాన్ని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

ఉగ్ర కుట్ర భగ్నం

ముగ్గురు అనుమానితుల అరెస్ట్

దేశంలో మరోసారి ఉగ్ర కుట్రను భగ్నం చేసింది గుజరాత్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్. సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తూ వివిధ ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసింది. గుజరాత్ ఏటీఎస్ గతంలోనూ అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో సంబంధమున్న అనేక ఉగ్రవాద మాడ్యూళ్లను ఛేదించింది. తాజా అరెస్ట్ కూడా ఉగ్రవాద ఏరివేతలో ఓ పెద్ద విజయమని భావించింది. అదుపులోకి తీసుకు న్న వారిపై ఏడాది కాలంగా అధికార బృందాలు నిఘావేసి ఉంచినట్టు ఏటీఎస్ వెల్లడించింది. వారికి ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్‌తో సంబంధ ముందని పేర్కొంది. వారు ఇటీవల ఆయుధాల మార్పిడి కోసం గుజరాత్‌లో సంచరించినట్టు తెలిపింది. ముగ్గురిలో.. ఇద్దరు పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన వారు కాగా, మరొకరు హైదరాబాద్ వాసిగా ఏటీఎస్ గుర్తించింది. ఈ ముగ్గురూ ఉగ్రవాదంపై ప్రత్యేక శిక్షణ పొందారని, వారి వయసు సుమారు 30 నుంచి 35 ఏళ్ల మధ్య ఉంటుందని తేల్చింది. వీరంతా రెండు వేర్వేరు సంస్థల ఉగ్ర మాడ్యూళ్లలో భాగమని తెలిపింది. నిందితులపై విచారణ చేపట్టినట్టు ఏటీఎస్ అధికారులు వెల్లడించారు.

ఆ ఒక్క కారణంతో ఆయన సేవలు తగ్గించలేం

- అద్వానీపై శశిథరూర్ ప్రశంసలు

న్యూఢిల్లీ: కొద్దికాలంగా మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి దగ్గరవుతున్నారంటూ సొంత పార్టీ కాంగ్రెస్ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ తాజాగా బీజేపీ అగ్రనేత లాల్‌కృష్ణ అద్వానీపై ప్రశంసలు కురిపించారు. ఆయన దేశానికి దేశాని కి ఎంతో సేవ చేశారనీ, కేవలం ఒక సంఘటన ఆధారంగా దశాబ్దాలుగా ఆయన చేసిన ప్రజాసేవను తక్కువగా అంచనా వేయకూడదని అన్నారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్టులో అద్వానీకి 98వ జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. 'కేవలం ఒకే ఘటనతో ఆయన సుదీర్ఘ ప్రజాసేవను తక్కువ చేసి చూపడం అన్యాయం. చైనా దాడితో నెహ్రూ జీని, ఎమర్జెన్సీ తో ఇందిరాగాంధీ ఏ విధంగా తక్కువ చేసి చెప్పలేమో అద్వానీ విషయంలోనూ అంతే' అని ఆ పోస్టులో శశిథరూర్ పేర్కొన్నారు. అడ్వాణీ బర్త్‌డే పోస్టులో ఆయనను తాను కలిసినప్పటి పాత ఫోటోను శశిథరూర్ పోస్ట్ చేశారు. నవీన భారత దేశ జర్నీలో అద్వానీ సేవలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న చెక్కు చెదరని సంకల్పం, వినయం, మర్యాద శ్లాఘనీ యమని పేర్కొన్నారు. కాగా, ఆడ్వాణీని ప్రశంసిం చడంపై సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే విమర్శించారు. అద్వానీపై రచయిత-జర్నలిస్టు కుష్వంత్ సింగ్ గతంలో చేసిన 'డ్రాగెన్ సీడ్స్ ఆఫ్ హేట్రెడ్' వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, విద్వేష విత్తనా లు నాడడం ప్రజాసేవ కాదని విమర్శిం చారు. రామజన్మభూమి ఉద్యమానికి మద్దతుగా జన సమీకరణ కోసం అద్వానీ 1990లో సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకూ రథయాత్ర నిర్వహించా రు. 1992 డిసెంబర్‌లో యూపీలోని బాబ్రీ మసీ దు కూల్చివేతకు అద్వానీ సాగించిన రథయాత్రే కారణమంటూ విమర్శలు సైతం వ్యక్తమయ్యాయి. కాంగ్రెస్ సైతం రథయాత్రను తప్పుపట్టింది.

శ్రీనాథ్‌ద్వారాలో రూ.50 కోట్లతో యాత్రి సదన్

- ముఖేష్ అంబానీ భారీ ప్రకటన -మూడేళ్లలో పూర్తిచేస్తామని వెల్లడి

రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, భారత్‌లోని అత్యంత సంపన్నుల్లో ఒకరైన ముఖేష్ అంబానీ ఇవాళ ఒక అద్భుత ప్రకటన చేశారు. ఆదివారం రాజస్థాన్ రాష్ట్రంలో ఉన్న నాథ్‌ద్వారాలోని శ్రీనాథ్‌జీ ఆలయా న్ని అంబానీ సందర్శించారు. స్వామి వారి భోగ్ ఆరతి దర్శనం చేసుకుని గురు శ్రీ విశాల్ బావా సాహె బ్ ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా 'యాత్రి ఏవం వరిష్ఠ సేవా సదన్' ప్రాజెక్ట్ చేపట్టాలని తలంచినట్టు చెప్పారు. ఆలయానికి వచ్చే యాత్రికులు, వృద్ధ వైష్ణవుల కోసం ఆధునిక 'యాత్రి ఏవం వరిష్ఠ సేవా సదన్' నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ సేవా సదన్‌లో 100కు పైగా గదులు, 24 గంటల మెడికల్ యూనిట్, నర్సింగ్, ఇంకా ఫిజియోథెరపీ సేవలు. వీటితో పాటు సత్సంగ్-ప్రవచన హాల్, పుష్టిమార్గ్.. సంప్రదాయం ప్రకారం థాల్-ప్రసాద వ్యవస్థతో డైనింగ్ రూమ్ వంటి అన్ని సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చు రూ.50 కోట్లకు పైగా అవుతుందని, దీనిని మూడేళ్లలోపు సిద్ధం చేస్తామని తెలిపారు. అదనంగా టెంపుల్‌కు ముఖేష్ అంబానీ ఇవాళ రూ.15 కోట్లు విరాళంగా అందజేశారు.

ప్రియుడితో కలిసి జల్సాల కోసమే..

హాస్టల్ బాత్‌రూంలో రహస్య కెమెరాలు - తమిళనాడు ఘటనలో వెలుగుచూస్తున్న నిజాలు

తమిళనాడు హొసూరులోని లేడీస్ హాస్టల్‌లో రహస్య కెమెరాల కేసు దర్యాప్తులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్థానిక టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ మహిళా సిబ్బంది నివసించే హాస్టల్‌లో రహస్య కెమెరా అంశం సంచలనం రేకెత్తించిన సంగతి తెలిసిందే. వేలాది మంది మహిళలు, యువతులు హాస్టల్ ముందు ధర్నాకు దిగడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది. ఈ ఉదంతం వివరా ల్లోకి వెళితే టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ తమ సంస్థలో పనిచేసే మహిళా కార్మి కుల కోసం హొసూరులో 11 అంతస్తులతో కూడిన 8 భవనా లు నిర్మించింది. ఘటన జరిగిన హాస్టల్లో రెండు వేలకు పైగా మహిళా కార్మికులు బస చేస్తున్నారు. ఒక్కో గదిలో నలుగురు ఉంటున్నారు. 4వ బ్లాక్, 8వ అంతస్తులో ఉండే, మహారాష్ట్రకు చెందిన యువతి అనామికకు బాత్‌రూంలో రహస్య కెమెరా కనిపించింది. దీంతో కంగారుపడ్డ ఆమె... వెంటనే అదే గదిలో ఉంటున్న ఒడిశాకు చెందిన నీలా కుమారి గుప్తాకు తెలిపింది. వెంటనే నీలా బాత్‌రూం దగ్గరకు వెళ్లి కెమెరాను లాగి కిందకు పడేసింది. అయితే, నిజానికి నీలాకుమారినే ఆ కెమెరాను రహస్యంగా ఏర్పాటు చేసింది. కెమెరా పసిగట్టిన అనామిక హాస్టల్ వార్డెన్ సరితకు విషయం చెప్పగా తాను చూసుకొంటానని, బయట ఎవరికీ చెప్పవద్దని సూచించింది. ఈ ఘటనతో ఆవేశానికి గురైన తోటి మహిళా కార్మికులు ఏకమై ఆందోళన చేపట్టారు. దీంతో జిల్లా ఎస్పీ తంగదురై, ఉద్దనపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి అసలు విషయం బయటపెట్టారు.

పాక్‌కూ త్రిదళాధిపతి!

- సీడీఎఫ్‌గా మునీర్‌కు అపరిమిత అధికారాలు
- రాజ్యాంగ సవరణకు దాయాది సర్కార సన్నద్ధం
- ఆందోళనలకు పిలుపునిచ్చిన విపక్షాలు

భారత్ మాదిరిగా త్రివిధ దళాలను ఏకీకృతం చేసేందుకు పాకిస్థాన్ సిద్ధమైంది. సైన్యం, వైమానిక, నౌకా దళాలమధ్య సమన్వయం కోసం ఏకీకృత కమాండ్ వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. 'కమాండర్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్స్' (సీడీఎఫ్) అనే సరికొత్త పదవిని సృష్టించనుంది. సీడీఎఫ్ ఈ ఏకీకృత వ్యవస్థకు అధిపతిగా ఉంటారు. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం శనివారం పాకిస్థాన్ పార్లమెంటులో 27వ రాజ్యాంగ సవరణను ప్రవేశపెట్టి అధికరణం 243లో మార్పులను ప్రతిపాదించింది. ఈనెల 28న పదవీ విరమణ చేయనున్న మునీర్‌ను కొత్తగా సృష్టిస్తోన్న సీడీఎఫ్‌గా నియమించనున్నట్టు పాకిస్థాన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అదే జరిగితే మునీరు పాక్ సైన్యంపై మరింత పట్టు పెరుగుతుంది.

సీడీఎఫ్‌పై ప్రతిపక్షాల ఆందోళనలు

పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌కు అపరిమిత అధికారాలను కట్టబెడుతూ ప్రభుత్వం పావులు కదపడంపై ఆ దేశ ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పాక్ రాజ్యాంగానికి 27వ సవరణ చేయడానికి నిరసనగా ఆదివారంనుంచి దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాయి. వాస్తవానికి ఈ చర్యతో ఆర్టికల్ 243లో మార్పులు చేసి మిలటరీ కమాండ్‌లో అత్యున్నత పదవిని సృష్టించనున్నారు. దీంతోపాటు ఇప్పటికే ఉన్న చైర్మన్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ పదవిని తొలగించి.. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్ణయాలపై ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్, తెహ్రీకే తౌఫిజ్ అయినే పాకిస్థాన్ సంస్థలు జాతీయ స్థాయిలో ఆందోళనలకు పిలుపునిచ్చాయి. ప్రభుత్వ నిర్ణయంతో పాక్ రాజ్యంగం పునాదులే కదిలిపోతాయని ఆరోపించారు. టీటీఏపీ నేత ఆలమ్ రజా నసీర్ అబ్బాస్ మాట్లాడుతూ పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థలు మొత్తం కుంగిపోతున్నాయని ఆరోపించారు. దేశం మొత్తం 27వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా కదం తొక్కాలని కోరారు. ఇక పష్తూన్‌ఖవా మిల్లీ అవామీ పార్టీ నేత మహమూద్ ఖాన్ మాట్లాడూ రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. ప్రతిపక్షాలకు నిరసనలు చేయడానికి మించి మరో అవకాశం లేదని చెప్పారు. మరోవైపు పాకిస్థాన్ ప్రభుత్వం చేపట్టిన 27వ రాజ్యాంగ సవరణపై దేశవ్యాప్తంగా కూడా మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. ఆర్టికల్ 243లో మార్పులు సుప్రీం కోర్టుకు మృత్యువుతో సమానమని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు సీడీఎఫ్ పదవిని సృష్టిస్తే.. సైనిక దళాల్లో కూడా బ్యాలెన్స్ తప్పుతుందని నిపుణులు చెబుతున్నారు.

రష్యా దాడులు..

ఆరుగురు ఉక్రెయిన్ పౌరుల మృతి

ఉక్రెయిన్‌లోని గృహసముదాయాలు, విద్యుత్ సదుపాయాలపై రష్యా జరిపిన తాజా క్షిపణి, డ్రోన్ దాడుల్లో ఆరుగురు మరణించారు. పలువురు గాయపడ్డారు. దేశంలోని నాలుగో అతిపెద్ద నగరమైన నిప్రోలో ఒక బహుళ అంతస్థుల అపార్ట్‌మెంట్ భవనంపై జరిగిన రష్యన్ దాడిలో ఇద్దరు మరణించారు, 12మంది గాయపడ్డారు. జఫోరిజ్జియాపై జరిగిన దాడిలో మరో ముగ్గురు మరణించారు. రష్యా ఏకకాలంలో క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించిందని స్థానిక అధికారి ఒకరు తెలిపారు. జపోరిజియా నగరంలోని ఓ తొమ్మిది అంతస్తుల భవనంపై జరిగిన డ్రోన్ దాడిలో అనేక ఫ్లాట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఒక విద్యుత్ పరిశ్రమపై జరిగిన దాడిలో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ దాడుల్లో రష్యా మొత్తం 45 క్షిపణులు, 458 డ్రోన్లు ఉపయోగించింది. రష్యా ప్రయోగించిన క్షిపణుల్లో 32 బాలిస్టిక్ క్షిపణులని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ బలగాలు 406 డ్రోన్లు, తొమ్మిది క్షిపణుల్ని గాల్లోనే ధ్వంసం చేశాయని స్థానిక వైమానికదళ అధికారులు తెలిపారు. మరోవైపు తమ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశాల మేరకు అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నామని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ శనివారం వెల్లడించారు. సమగ్ర అణ్వస్త్ర నిషేధ ఒప్పందం కింద విధించిన మారటోరియం నుంచి అమెరికా వైదొలగితే అణు పరీక్షల్ని తిరిగి ప్రారంభించేందుకు గల అవకాశాలపై నివేదిక సమర్పించాల్సిందిగా పుతిన్ వివిధ విభాగాలను ఇటీవల ఆదేశించారు.

జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం

- దక్షిణాఫ్రికాలో నిర్వహించడం అవమానకరం: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటనచేశారు. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ-20 దేశాల అధినేతల సదస్సుకు అమెరికానుంచి ఎవరూ హాజరుకాబోరని స్పష్టంచేశారు. దక్షిణాఫ్రికాలో మైనారిటీలైన శ్వేతజాతి రైతులను చూస్తున్న తీరుపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇటీవల మయామిలో చేసిన ప్రసంగంలో దక్షిణాఫ్రికాను జీ-20 గ్రూప్ నుంచి తొలగించాలని డిమాండ్ చేసిన ట్రంప్, తాజాగా అక్కడ జరిగే సదస్సును బహిష్కరించాలని నిర్ణయించారు. 'జీ-20 సదస్సు దక్షిణాఫ్రికాలో జరగడం పూర్తి అవమానకరం. ఆ దేశంలో తెల్లజాతి రైతులపై జరుగుతున్న హింస, ఆస్తుల స్వాధీనం, హత్యలువంటి దారుణాలు ప్రపంచానికి తెలియాలి. వచ్చే ఏడాది ఫ్లోరిడాలోని మయామిలో నిర్వహించే జీ-20 సదస్సు కోసం వేచిచూస్తున్నా' అని తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్ వేదికగా శనివారం పేర్కొన్నారు.

అఫ్గాన్-పాకిస్థాన్ చర్చలు విఫలం

- తమ భూభాగంపై దాడికి దిగితే యుద్ధానికి సిద్ధమంటూ తాలిబన్ల హెచ్చరిక

సరిహద్దు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ మధ్య తుర్కియే రాజధాని ఇస్తాంబుల్‌లో కొద్ది రోజులుగా జరుగుతున్న శాంతి చర్చలు విఫలమయ్యాయి. రెండు దేశాలు ఎటువంటి ఒప్పందానికి రాకుండానే చర్చలు ముగిశాయి. పాకిస్థాన్‌పై దాడికి పాల్పడుతున్న తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవడానికి కాబూల్ ఎటువంటి లిఖితపూర్వక హామీ ఇవ్వలేదని పాక్ పేర్కొంది. "నాలుగో రౌండు చర్చలకు ఎటువంటి ప్రణాళిక లేదు. వాటిని నిలిపివేశాం" అని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. పాకిస్థాన్‌కు చిత్తశుద్ధి లేదని, చర్చలు పురోగతిని అడ్డుకుందంటూ అఫ్గాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ దేశ భద్రతకు ముప్పుకలిగిస్తే సహించబోమని, యుద్ధానికి సిద్ధమేనని హెచ్చరించింది. ఇరు దేశాల మధ్య వివాదాన్ని ముగించేందుకు తుర్కియే, ఖతార్ చేసిన ప్రయత్నాలకు అఫ్గాన్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది.

- నిజ్జర్ హత్య కేసు -

కెనడాకు ఉప్పందించిన బ్రిటన్ గూఢచారులు!

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌ను ఉద్దేశిస్తూ కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల దౌత్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. కెనడాలో కొత్తగా ఏర్పడిన మార్క్ కార్నీ ప్రభుత్వం.. న్యూఢిల్లీతో బంధాన్ని పునరుద్ధరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో నిజ్జర్ హత్యపై తాజాగా విడుదలైన ఓ డాక్యుమెంటరీ ప్రకారం.. బ్రిటిష్ నిఘా సంస్థ కొందరి కాల్స్‌లోకి చొరబడి సేకరించిన సమాచారాన్ని కెనడాకు అప్పగించింది. దీంతో హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత్‌కు సంబంధాలున్నాయంటూ ఆ దేశాధికారులు ఆరోపణలు చేశారు.

భారత ప్రభుత్వం కోసం పని చేస్తున్న కొందరు వ్యక్తులు ఖలిస్థానీ ఉగ్రవాది, సిఖ్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జె) ఉగ్ర సంస్థ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ, నిజ్జర్ గురించి చర్చించుకుంటుండగా యూకే ప్రభుత్వ కమ్యూనికేషన్స్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఇంటెలిజెన్స్ ఏజెన్సీ వారి కాల్స్ ట్రాక్ చేసినట్టు బ్లూమ్ బెర్గ్ ఒరిజినల్స్ విడుదల చేసిన 'ఇన్వైడ్ ది డెత్స్ దట్ రాక్డ్ ఇండియాస్ రిలేషన్స్ విత్ ది వెస్ట్' అనే డాక్యుమెంటరీ వెల్లడించింది. ఆ కాల్స్‌లో పన్నూ, నిజ్జర్ గురించి భారత ప్రభుత్వం తరపున పని చేస్తున్న వ్యక్తులు చర్చించుకున్నట్టు పేర్కొంది. అనంతరం నిజ్జర్‌ను ఎలా హత్య చేయాలనే ప్లాన్ గురించి మాట్లాడుకున్నట్టు బ్రిటిష్ నిఘా సంస్థ గుర్తించినట్టు తెలిపింది. యూకే, యూఎస్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య ఉన్న 'ఫైవ్ ఐస్' ఇంటెలిజెన్స్ షేరింగ్ ఒప్పందంలో భాగంగా బ్రిటన్ జులై 2023 చివర్లో ఈ సమాచారాన్ని కెనడాకు చేరవేయడంతో నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో పురోగతి కనిపించినట్టు వీడియో డాక్యుమెంటరీ తెలిపింది. కఠినమైన షరతుల కింద మాత్రమే ఈ దేశాలు నిఘా ఈ సమాచారాన్ని పంచుకుంటాయని.. ఎలక్ట్రానిక్ వ్యవస్థలకు దూరంగా ఉంచుతూ ఎటువంటి సమాచారాన్ని అయినా అధికారులు వ్యక్తిగతంగా వెళ్లి అందజేస్తారని తెలిపింది. అదేవిధంగా నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన వివరాలను కూడా బ్రిటన్ అధికారులు కెనడా ప్రభుత్వానికి ఇచ్చినట్టు వెల్లడించింది. కాగా, ఈ డాక్యుమెంటరీ విడుదలైన అనంతరం సిక్కు సమాఖ్య యూకే భద్రతా మంత్రి డాన్ జార్విస్‌కు లేఖ రాసింది. అందులో నిజ్జర్ హత్యపై ఎంపీలు ప్రశ్నించినప్పుడు బ్రిటన్ ప్రభుత్వం ఈ విషయాలను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించింది.

జపాన్ తీరంలో భూకంపం

- సునామీ అడ్వయిజరీ జారీ



జపాన్ ఉత్తరతీరాన్ని శక్తిమంతమైన భూకంపం తాకింది. ఇవాటే ప్రావిన్సుతీరంలో 10 కిలోమీటర్లు లోతులో భూకంప కేంద్రం ఉందని, 6.7 తీవ్రతతో ఇది సంభవించిందని జపాన్ మెటిరోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే సునామీ హెచ్చరికలు జారీ చేసినట్టు తెలిపింది.

అండమాన్ దీవుల్లో భూకంపం

అండమాన్, నికోబార్ దీవుల్లో ఆదివారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.1గా నమోదైనట్టు జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ పేర్కొంది. 10 కి.మీల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు తెలిపింది. అయితే, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ మాత్రం దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.4గా రికార్డయినట్టు వెల్లడించింది. పోర్టు బ్లెయిర్‌కు ఈశాన్యంగా 147 కి.మీ దూరంలో భూకంపం సంభవించిందని తెలిపింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని సమాచారం.

డిసెంబర్‌లో ఐపీఎల్ మెగా వేలం?

ఐపీఎల్ -2026 సీజన్ వేలం ప్రక్రియ డిసెంబర్లో జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 15న వేలం నిర్వహించాలని బీసీసీఐ యోచిస్తోందని జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి. నవంబర్ 15లోపు అన్ని ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి సమర్పించాల్సి ఉంటుందట. గతంలో రెండు సీజన్ల మాదిరిగానే ఈ సారి కూడా గల్ఫ్ దేశాల్లోనే ఐపీఎల్ వేలం నిర్వహిస్తారని, ఈ విషయాన్ని ఫ్రాంచైజీలకు కూడా తెలియజేసినట్లు కొన్ని రోజుల కిందట వార్తలొచ్చాయి. అయితే తాజాగా వస్తున్న కథనాలు మాత్రం ఈ సారి భారత్‌లోనే ఆక్షన్ ఉంటుందని పేర్కొంటున్నాయి. అయితే, ఏ నగరంలో వేలం నిర్వహిస్తారనే దానిపై స్పష్టత లేదు. గత రెండు ఆక్షన్లను వేరే దేశంలో నిర్వహించారు. 2023లో దుబాయిలో, 2024లో జెద్దా (సౌదీ అరేబియా) లో వేలం ప్రక్రియ జరిపారు. అయితే, ఐపీఎల్- 2026 వేలం ప్రక్రియ గురించి బీసీసీఐ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు.

నవంబర్ 27న డబ్ల్యూపీఎల్ మెగా వేలం

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026 సీజన్ కోసం నవంబర్ 27న ఢిల్లీలో మెగా వేలం నిర్వహించనున్నారు. ఇప్పటికే టోర్నీలోని ఐదు జట్లు తాము రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల వివరాలను వెల్లడించాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌లో 13, గుజరాత్ జెయింట్స్‌లో 16, ముంబయి ఇండియన్స్‌లో 13, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో 14, యూపీ వారియర్స్‌లో 17 ఖాళీలున్నాయి. అత్యధికంగా యూపీ ఫ్రాంచైజీ పర్సులో రూ.14.5 కోట్లు ఉన్నాయి.

భారత మహిళల జట్టు కెప్టెన్‌గా రిచాను చూడాలి..

వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత మహిళల జట్టులో కీలక సభ్యురాలైన వికెట్‌కీపర్ రిచా ఘోష్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ ప్రశంసలు కురిపించాడు. లోయర్ ఆర్డర్లో బ్యాటింగ్ చేస్తూ ఎంతో ఒత్తిడిలోనూ తక్కువ బంతుల్లోనే ఎక్కువ పరుగులు చేసిందన్నాడు. శనివారం రిచా ఘోష్‌ను ఆమె సొంత రాష్ట్రం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి గంగూలీ హాజరై మాట్లాడాడు. నీ కెరీర్ ఇప్పుడే మొదలైంది. రాబోయే నాలుగు నుంచి ఆరు సంవత్సరాలలో మహిళల క్రికెట్ ఎంతో అభివృద్ధి చెందుతుంది. మరిన్ని అవకాశాలు వస్తాయి. నువ్వు వాటిని సద్వినియోగం చేసుకుంటావని ఆశిస్తున్నా. ఏదో ఒక రోజు జులన్ గోస్వామి లాగా మనం ఇక్కడి నిలబడి 'రిచా భారత కెప్టెన్' అని చెబుతాం. మీకింకా 22 ఏళ్లే. ఎంతో భవిష్యత్ ఉంది. మీకు హృదయపూర్వక అభినందనలు. లోయర్ ఆర్డర్‌లో బాగా ఆడటం చాలా కష్టం. కానీ, రిచా తక్కువ బంతుల్లోనే ఎక్కువ పరుగులు చేసింది. అందరూ సెమీ ఫైనల్లో జెమీమా రోడ్రిగ్స్ 127 నాటౌట్, హర్మన్ ప్రీత్ 89 ఇన్నింగ్స్ లనే గుర్తుంచుకుంటారు. కానీ, 130 కంటే ఎక్కువ స్ట్రయిక్‌రేట్‌తో రిచా చేసిన రన్స్ చాలా విలువైనవని గంగూలీ పేర్కొన్నాడు.

చెలరేగిన సౌతాఫ్రికా-ఏ బ్యాటర్లు

- రెండో అనధికార టెస్ట్‌లో ఘన విజయం

- సిరీస్ 1-1తో సమం

భారత్-ఏ, సౌతాఫ్రికా-ఏ జట్ల మధ్య జరిగిన రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్ట్ సిరీస్ 1-1తో డ్రా అయ్యింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్-1లో జరిగిన రెండో అనధికార టెస్టులో భారత్-ఏ ఓటమిపాలైంది. ప్రత్యర్థికి 417 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా కాపాడుకోలేకపోయింది. దక్షిణాఫ్రికా-ఏ ఒక్కరోజే 392 పరుగులు చేయడం గమనార్హం. 25/0తో నాలుగో రోజు ఆదివారం ఆట ప్రారంభించిన ఆ జట్టు వికెట్లు 5 కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. భారీ లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా బ్యాటర్లు సమష్టిగా రాణించారు. ఐదుగురు అర్ధ సెంచరీలు చేసి సౌతాఫ్రికాను విజయతీరాలకు చేర్చారు. భారత బౌలర్లు పోరాడినప్పటికీ.. ఫలితం లేకుండా పోయింది. టాప్-4 బ్యాటర్లు జోర్డాన్ హెర్మాన్ (91, 123 బంతుల్లో), లెసెగో సెనోక్వానే (77, 174 బంతుల్లో), జుబైర్ హంజా (77, 88 బంతుల్లో), తెంబా బావుమా (59, 101 బంతుల్లో), కానర్ (52 నాటౌట్ 53 బంతుల్లో) అర్ధ శతకాలతో విరుచుకుపడ్డారు. భారత బౌలర్లలో ప్రసిద్ధ కృష్ణ 2, సిరాజ్, ఆకాశ్ దీప్, హర్ష్ దూబె తలో వికెట్ పడగొట్టారు.

భారత్-ఏ.. తొలి ఇన్నింగ్స్ 225 ఆలౌట్.. రెండో ఇన్నింగ్స్ 382/7 డిక్లేర్డ్

దక్షిణాఫ్రికా-ఏ.. తొలి ఇన్నింగ్స్ 221 ఆలౌట్.. రెండో ఇన్నింగ్స్ 417/5

ఈ సిరీస్‌లోని తొలి అనధికార టెస్ట్‌లో భారత్-ఏ విజయం సాధించిన విషయం తెలిసిందే. రెండు జట్లు చెరో మ్యాచ్ గెలవటంతో సిరీస్1-1తో డ్రా అయింది. కాగా ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల అనధికారిక వన్డే సిరీస్ నవంబర్ 13 నుంచి మొదలవుతుంది.

11 బంతుల్లో హాఫ్ సెంచరీ

- వరుసగా 8 సిక్సులు

- ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ప్రపంచ రికార్డు

- మేఘాలయ ఆటగాడు ఆకాష్ ఘనత

మేఘాలయ క్రికెటర్ ఆకాష్ కుమార్ చౌదరి ఫస్ట్-క్లాస్ క్రికెట్లో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసి ప్రపంచ రికార్డు సాధించాడు. 25 ఏళ్ల ఆకాష్ 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. రంజీ ట్రోఫీలో సూరత్ వేదికగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరుగుతున్న ప్లేట్ గ్రూప్ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే వేన్ వైట్ రికార్డును (12 బంతుల్లో హాఫ్ సెంచరీ)ను అధిగమించాడు. 2012లో లీసెస్టర్‌షైర్ ఆటగాడు వేన్ వైట్ ఎసెక్స్ జట్టుపై 12 బంతుల్లో అర్ధ శతకం చేశాడు. ఇప్పుడా రికార్డు బద్దలైంది.

ఈ మ్యాచ్ లో ఆకాష్ 14 బంతుల్లో 50 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇతను వరుసగా ఎనిమిది సిక్సులు బాదేయగా.. ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లు కొట్టడం విశేషం. ఈ క్రమంలోనే ఫస్ట్ క్లాస్ క్రికెట్లో వరుసగా ఎనిమిది సిక్సులు బాదిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. అంతకుమందు మేఘాలయ బ్యాటర్లు అర్పిత్ (207), రాహుల్ దలాల్ (144), కిషన్ లింగ్డో (119) పరుగుల వరద పారించారు. దీంతో ఆ జట్టు తొలి ఇన్నింగ్సును 628/6 వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్ మొదలు పెట్టిన అరుణాచల్ ప్రదేశ్.. 73 పరుగులకే కుప్పకూలింది. మేఘాలయ స్పిన్నర్ ఆర్యన్ (4/16) అదరగొట్టగా.. ఆరోన్ 2, డిప్పు సంగ్మా 2, ఆకాష్, స్వస్తిక్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీలు

11 బంతులు - ఆకాష్ కుమార్ చౌదరి.. మేఘాలయ.. (అరుణాచల్ ప్రదేశ్‌పై 2025)

12 బంతులు - వేన్ వైట్.. లీసెస్టర్‌షైర్ (ఎసెక్స్‌పై, 2012)

13 బంతులు - మైకేల్ వాన్ వురెన్..ఈస్టర్న్ ప్రావిన్స్ బి (గ్రిక్వాలాండ్ వెస్ట్‌పై, 1984/85)

జకోవిచ్ అరుదైన రికార్డు

సెర్బియా దిగ్గజం నొవాక్ జకోవిచ్ టెన్నిస్ చరిత్రలో ఓ అద్భుతమైన రికార్డును నెలకొల్పాడు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో జరిగిన హెల్లెనిక్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో లొరెంజో ముసెట్టిని ఓడించి తన కెరీర్‌లో 101వ ఏటీపీ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ టైటిల్ గెలుపు జకోవిచ్‌కు కేవలం మరో ట్రోఫీ మాత్రమే కాదు.. టెన్నిస్ ప్రపంచంలో ఓ మైలురాయిగా నిలిచింది. ఇది జకోవిచ్ కెరీర్‌లో 72వ హార్డ్ కోర్ట్ టైటిల్ కావడం గమనార్హం. అంతకుముందు స్విట్జర్లాండ్‌కు చెందిన దిగ్గ ఆటగాడు రోజర్ ఫెదరర్ పేరిట అత్యధికంగా 71 హార్డ్ కోర్ట్ టైటిల్స్ రికార్డు ఉండేది. తాజా విజయంతో జకోవిచ్.. ఫెదరర్ రికార్డును బద్దలు కొట్టాడు. అంతేకాక ప్రపంచంలోనే ఎక్కువ టైటిల్స్ తన ఖాతాలో వేసుకున్న తొలి ప్లేయర్ గా జకోవిచ్ రికార్డు సృష్టించాడు. ఏటీపీ టైటిల్ గెలిచిన అత్యంత పెద్ద వయస్కుడైన ఆటగాడిగా కూడా జకోవిచ్(38 ఏళ్ల 5 నెలలు) నిలిచాడు. 1977లో కెన్ రోస్‌వాల్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి వ్యక్తి జకోవిచ్ కావడం విశేషం.

అత్యధిక హార్డ్ కోర్ట్ టైటిల్స్: నొవాక్ జకోవిచ్-72, రోజర్ ఫెదరర్-71, ఆండ్రీ అగస్సీ-46

ఇంపాక్ట్ ప్లేయర్.. వాషింగ్టన్ సుందర్

ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌ను టీమ్ ఇండియా 2-1తో కైవసం చేసుకుంది. ట్రోఫీ అందుకున్న అనంతరం టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును ప్రకటించారు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఈ మెడల్ ని సాధించాడు. సుందర్‌కు రహిల్ ఖాజా (టీమ్ ఆపరేషన్స్ మేనేజర్) అవార్డు అందజేశారు. రహిల్ చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సుందర్ పేర్కొన్నాడు. ప్రతి రోజూ ఆయన చాలా శ్రమిస్తూ తమకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తారని సుందర్ అన్నాడు. ఆస్ట్రేలియాకు రావడం, తుది జట్టులో చోటు దక్కించుకుని టీమ్ విజయానికి తోడ్పడటం తనకు చాలా సంతృప్తినిచ్చిందని పేర్కొన్నాడు.

ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌లో వాషింగ్టన్ సుందర్ మూడు మ్యాచ్‌లు ఆడాడు. సిరీస్‌లో 0-1తో వెనకబడి ఉన్న తరుణంలో కీలకమైన మూడో మ్యాచ్‌లో సుందర్ బ్యాట్‌తో సత్తాచాటాడు. 23 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్సుల సాయంతో 49 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. నాలుగో మ్యాచ్‌లో 1.2 ఓవర్లే బౌలింగ్ చేసిన సుందర్ మూడు పరుగులే ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు.

అభిమాని బైక్‌పై ధోనీ ఆటోగ్రాఫ్!

మహేంద్ర సింగ్ ధోనీ.. క్రికెట్ నుంచి దూరంగా ఉన్నా అతడి క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన మాహీ.. ఐపీఎల్ మాత్రం ఆడుతున్నాడు. అతడు చెన్నై సూపర్‌కింగ్స్ (సీఎస్‌కే) జెర్సీ వేసుకున్నప్పుడల్లా అభిమానులు ఉర్రూతలూగిపోతారు. తాజాగా ధోనీ ఒక వీడియోతో మళ్లీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాడు.

ఒక అభిమాని తన బైక్‌పై ధోనీ ఆటోగ్రాఫ్ అడిగాడు. దీంతో కెప్టెన్ కూల్ వెంటనే సంతకం చేశాడు. అంతటితో ఆగకుండా ఆ ఫ్యాన్ తన చేతిపైన కూడా ఆటోగ్రాఫ్ ఇవ్వమని కోరాడు. 'ఎలా అయినా పర్లేదు సర్.. సైన్ చేయండి చాలు' అని ఆ ఫ్యాన్ అడిగాడు. ధోనీ మాత్రం 'లేదు.. నువ్వే చెప్పు ఎలా కావాలో. నువ్వు చెప్పినట్లే చేస్తా' అంటూ ఆత్మీయంగా స్పందించాడు. ఆపై ఆ అభిమాని చెప్పినట్లుగా ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన 24 గంటల్లోనే రెండు లక్షల మంది లైక్స్ కొట్టారు.

ఐపీఎల్‌లో ఆడనున్నాడు..

ఐపీఎల్‌లో మాత్రమే కొనసాగుతున్న ధోనీ.. ప్రతి సీజన్ తర్వాత దీనికి కూడా రిటైర్‌మెంట్ ప్రకటిస్తాడంటూ వార్తలు వస్తుంటాయి. గత సీజన్ తర్వాత ధోనీ గాయపడటం ఈ వార్తలకు బలానిచ్చింది. అయితే ఈ విషయంపై తాజాగా సీఎస్కేసీఈవో కాశీ విశ్వనాథన్ స్పష్టత ఇచ్చాడు. ఐపీఎల్ 2026లో ధోనీ ఆడతాడు. ఈ విషయం తలా స్వయంగా నాతో చెప్పాడు. ధోనీ ఆట ఇంకా ముగియలేదు. ఇప్పుడే అతడు రిటైర్ అయ్యే అవకాశాలు లేవని విశ్వనాథన్ తెలిపాడు. చైన్నై జట్టు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా అభిమానుల గుండెల్లో తన స్థానం పదిలం.

మరో సాంగ్‌తో రామ్ రెడీ

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా దర్శకుడు మహేష్ బాబు తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ఈ సినిమానుంచి వచ్చిన ప్రతీ సాంగ్ సూపర్ హిట్‌టాక్ సొంతం చేసుకున్నాయి. నవంబర్ 28న థియేటర్స్‌కు రానున్న చిత్రానికి సంబంధించి మరో సాంగ్‌ను వదలేందుకు మేకర్స్ రెడీ అయ్యారట. నవంబర్ 12న ఆ స్పెషల్ సాంగ్‌ని విడుదల చేయనున్నట్టు కన్ఫర్మ్ చేసేశారు కూడా. సంగీత దర్శకులు వివేక్ -మెర్విన్‌ల వర్క్‌కి ఆల్రెడీ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ సాంగ్‌కి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి. సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న విషయం తెలిసిందే.

ప్రీ వెడ్డింగ్.. షో!

ఇటీవలి కాలంలో చిన్న సినిమాగా వచ్చి పెద్ద ఫలితాలు అందుకున్న చిత్రాల సంఖ్య -టాలీవుడ్‌లో పెరుగుతోంది. అలాంటి చిత్రాల కోవలో ఇప్పుడు -"ప్రీ వెడ్డింగ్ షో" కూడా నిలుస్తోంది. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో తిరువీర్ నటించిన చిత్రం సాలిడ్ టాక్‌ని అందుకుంది. సినిమా పూర్తిగా ఆడియెన్స్‌నుంచి వచ్చిన పాజిటివ్ టాక్‌తోనే మంచి హిట్‌గా నిలవడం -సినిమా బలాన్ని చెప్పకనే చెబుతుంది. గత శుక్రవారం విడుదలైన సినిమా.. ఆడియన్స్ టాక్‌తో గడచిన మూడు రోజుల్లో -రోజురోజుకీ వసూళ్ల సంఖ్యను పెంచుకుంటూ వెళ్తోంది. దీంతో మరో చిన్న సినిమా పెద్ద విజయాన్ని సాధించినట్టేనని ఇండస్ట్రీ టాక్. ఇక ఈ చిత్రాన్ని రాహుల్ శ్రీనివాస్ తెరకెక్కిస్తే.. టీనా శ్రావ్య హీరోయిన్‌గా మంచి పెర్ఫార్మెన్స్ చూపించింది. టాలెంటెడ్ సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి స్వరాలు సమకూర్చిన చిత్రాన్ని అగరం సందీప్ నిర్మించారు.

అనుపమకు ఆన్‌లైన్ వేధింపులు

ఛేదించిన సైబర్ పోలీసులు..

నటి అనుపమ పరమేశ్వరన్ కేరళ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఆన్‌లైన్ వేదికగా తనకు వేధింపులు రావడంపై ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా వేదికగా నటి ఈ వివరాలు తెలిపారు. "నా గురించి అసత్య ప్రచారం చేస్తున్న ఓ ఇన్‌స్టా ప్రొఫైల్ కొన్ని రోజుల క్రితం నా దృష్టికి వచ్చింది. నా ఫ్యామిలీ, స్నేహితులు, నా సహ నటులే లక్ష్యంగా ఆ ఖాతాలో పోస్టులున్నాయి. మార్ఫింగ్ చేసిన ఫొటోలు కూడా కనిపించాయి. ఈ ఆన్‌లైన్ వేధింపులతో బాధపడ్డాను. నన్ను ద్వేషిస్తూ అదే వ్యక్తి మరికొన్ని ఫేక్ అకౌంట్లు సృష్టించినట్టు తర్వాత తెలిసింది. కేరళ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశా. అధికారులు వెంటనే స్పందించారు. ఈ చర్యల వెనుక ఉన్న వ్యక్తిని కనిపెట్టారు. తమిళనాడుకు చెందిన 20ఏళ్ల యువతి ఇదంతా చేసినట్లు తెలిసి ఆశ్చర్యపోయా. ఆమెది చిన్న వయసు. తన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నేను పూర్తి వివరాలు పంచుకోవాలని అనుకోవడం లేదు. న్యాయపరంగానే ముందుకెళతా" అని పేర్కొన్నారు.

'జన నాయకుడు' రీమేకేనా?



నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రాల్లో దర్శకుడు అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో చేసిన "భగవంత్ కేసరి" ఒకటి. అయితే ఈ సినిమాని ఇళయ దళపతి విజయ్ జోసెఫ్ హీరోగా పూజాహెగ్డే హీరోయిన్‌గా దర్శకుడు హెచ్ వినోద్ జన నాయకుడు పేరిట రీమేక్ చేస్తున్నట్టుగా ఇప్పుడు దాదాపు కన్ఫర్మ్ అయ్యిపోయింది. ఇప్పటివరకూ ఇది రీమేక్ కాదనే టాక్ వినిపించింది. కానీ లేటెస్ట్‌గా వచ్చిన ఫస్ట్ సింగిల్‌లో విజువల్స్ చూసి ఒకింత తమిళ ఆడియెన్స్‌నే ఎక్కువగా ఇది భగవంత్ కేసరి రీమేక్ అని చెప్పేస్తున్నారు. విజయ్, పూజాహెగ్డే అలాగే మమితా బైజు ముగ్గురు భగవంత్ కేసరిలో బాలయ్య, కాజల్ అలాగే శ్రీలీలలని రిప్రెజెంట్ చేస్తున్నట్టు క్లియర్‌గా కనిపిస్తున్నారు. విజయ్ గెటప్ కూడా అక్కడ ఓల్డ్ లుక్‌లోనే కనిపిస్తుండడం ఈ సినిమా రీమేక్ అనే అర్థమవుతుంది. కానీ ఒకవేళ రీమేక్ అయితే మాత్రం ఈ సినిమా ఆల్రెడీ మన దగ్గర చూసేసాం, అయినప్పటికీ తీసుకొస్తే ఇక్కడ వర్కవుట్ అవుతుందా? అనేది అసలు ప్రశ్న. మరి చూడాలి జన నాయకుడు ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటాడు అనేది.

చిరుకి వర్మ సారీ, థాంక్స్!

తన తొలి సినిమా 'శివ' రీ రిలీజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన చిరంజీవికి థాంక్స్ చెప్పడంతోపాటు క్షమాపణలు కోరారు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. 'శివ' ఎంతటి ప్రభావం చూపిందన్నది చిరంజీవి చెప్పగా.. సంబంధిత వీడియోను ఆర్జీవీ ఎక్స్ షేర్ చేశారు. "థాంక్స్ చిరంజీవి గారు. అనుకోకుండా మిమ్మల్ని ఇబ్బంది పెట్టి ఉంటే ఈ సందర్భంగా క్షమాపణలు కోరుతున్నా. విశాల హృదయంతో మా టీంని విష్ చేసినందుకు మరోసారి కృతజ్ఞతలు" అని ట్వీట్ చేశారు. కారణమేంటన్నది దర్శకుడు చెప్పకపోవడంతో నెట్టింట చర్చ మొదలైంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో ఆగిపోయిన ప్రాజెక్టును అభిమానులు గుర్తుచేసుకుంటున్నారు. చిరంజీవి హీరోగా ఆర్జీవీ 'వినాలని ఉంది' అనే సినిమా తెరకెక్కించాలనుకున్న సంగతి తెలిసిందే.

'శివ' ఓ విప్లవం: చిరంజీవి

"శివ" చూసి నేను ఆశ్చర్యపోయా. అది సినిమా కాదు ఓ విప్లవం. తెలుగు సినిమాకి కొత్త నిర్వచనం ఇచ్చింది. ఆ మూవీలో హీరో సైకిల్ చైన్‌లాగే సీన్ ఎప్పటికీ మరిచిపోలేనిది. నాగార్జున యాక్టింగ్ ఫెంటాస్టిక్. అమల, రఘువరన్.. ఇలా ప్రతి ఒక్కరూ తమ తమ పాత్రలకు ప్రాణం పోశారు. ఈ చిత్రాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తుండటం మంచి ప్రయత్నం. ఈ సినిమా విషయంలో రామ్ గోపాల్ వర్మ విజన్ గురించి ప్రముఖంగా చెప్పుకోవాలి. కెమెరా యాంగిల్స్, లైట్స్ అండ్ సౌండ్స్ వావ్ అనిపించాయి. ఈ యువ దర్శకుడు తెలుగు సినిమా భవిష్యత్తు అని అప్పుడే నాకు అనిపించింది. హ్యాట్సాఫ్ టూ రామ్ గోపాల్ వర్మ. చిత్ర బృందానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని చిరంజీవి పేర్కొన్నారు. నాగార్జున హీరోగా ఆర్జీవీ తెరకెక్కించిన 'శివ' అప్పట్లో సంచలనమైన సంగతి తెలిసిందే. 36 ఏళ్ల తర్వాత ఈనెల 14న మరోసారి బాక్సాఫీసు ముందుకు రానుంది.

ఘట్టమనేని ఫ్యామిలీనుంచి మరో హీరో

మహేశ్ బాబు సోదరుడు, నటుడు దివంగత రమేష్‌బాబు తనయుడు నటుడిగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు. 'ఆర్ఎక్స్ 100' ఫేమ్ అజయ్ భూపతి.. జయకృష్ణను హీరోగా పరిచయం చేయనున్నారంటూ రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా అధికారిక ప్రకటన వెలువడింది. స్వయంగా అజయ్ భూపతే సోషల్ మీడియా వేదికగా ఆ వివరాలను పంచుకున్నారు. తిరుమల బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఈ సినిమాని తెరకెక్కించనున్నట్టు ఆయన షేర్ చేసిన పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. టైటిల్‌ను త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. హీరోగా మహేశ్‌బాబు తొలి సినిమా 'రాజకుమారుడు'ను అశ్వనీదత్ నిర్మించిన సంగతి తెలిసిందే.

సమయం ఆసన్నమైంది!



సినీ అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'ఎస్ఎస్ఎంబీ 29' (వర్కింగ్ టైటిల్). మహేశ్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్నోన్న ప్రాజెక్టు ఇది. పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంకా చోప్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్టుకు సంబంధించిన ఈవెంట్‌ను భారీ స్థాయిలో.. ఈనెల 15న రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఇవే వివరాలను మహేశ్ స్పెషల్ వీడియో ద్వారా గుర్తుచేశారు. 'అప్డేట్/ ఈవెంట్ ఎప్పుడని కొన్ని నెలలనుంచీ అడుగుతున్నారు. సమయం ఆసన్నమైంది' అంటూ ఈవెంట్ వివరాలు వీడియోలో పంచుకున్నారు. ఇదిలావుంటే, ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా నటిస్తోంది. ఇప్పటికే కుంభ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇప్పుడు మహేష్‌బాబు ఫస్ట్ లుక్ పోస్టర్, అలాగే మహేష్ పాత్ర పేరు అప్‌డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, మహేష్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో పాటు సినిమా టైటిల్‌ను ఒకేసారి రివీల్ చేయడానికి రాజమౌళి టీం భారీ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈలోగానే ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్ పోస్టర్, ఆమె పాత్ర పేరుతో నవంబర్ 11న అప్‌డేట్ రానుందన్న టాక్ వినిపిస్తోంది. రాజమౌళి -మహేష్ సినిమా ఒక అడ్వెంచర్ థ్రిల్లర్ అన్న టాక్ ఇప్పటికే ఉంది. చిత్రానికి కీరవాణి సంగీత దర్శకుడిగా, విజయేంద్రప్రసాద్ కథ, దేవా కట్టా సంభాషణలు సమకూరుస్తోన్న విషయం తెలిసిందే.